నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 12-6-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 273 | పేజీలు: 4 | వెల: రూ.1/-

జీవో 3ని కొనసాగించేందుకు త్వరలో సుప్రీంలో రివ్యూ పిటిషన్

హైదరాబాద్,జూన్ 11: రాష్ట్రంలో తెలంగాణ గిరిజనుల హక్కులను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే సీఎం కేసీఆర్ జీవో 3 కొనసాగించేందుకు సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయడానికి అంగీకరించారని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని టీచర్ ఉద్యోగాలను 100 శాతం గిరిజనులతోనే భర్తీ చేసేందుకు వీలుగా 2000 సంవత్సరంలో ఇచ్చిన జీవో 3ని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేయడం దురదృష్టకరమన్నారు.

గిరిజనుల అవకాశాలను దెబ్బతీసే సుప్రీం కోర్టు నిర్ణయం పట్ల రివ్యూ పిటిషన్ వేయడానికి సీఎం కేసీఆర్ అంగీకరించడంతో నేడు దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో మంత్రి సత్యవతి రాథోడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. లాక్ డౌన్ అమలులో ఉన్న సమయంలో సుప్రీం కోర్టు జీవో 3ని కొట్టివేసిందని, వెంటనే దీనిపై న్యాయవాదులు, న్యాయ నిపుణులతో చర్చించామని, సీఎం కేసీఆర్ కూడా అంగీకరించడంతో త్వరలో సుప్రీం కోర్టులో సీనియర్ న్యాయవాదిని పెట్టి రివ్యూ పిటిషన్ వేస్తామన్నారు.

భూగర్భ జలాల పెంపునకు కృషి

చెక్‌డ్యామ్‌లతో వాననీటికి అడ్డుకట్ట
రైతులకు మంచి జరగాలన్నదే కెసిఆర్ తపన
మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడి

వికారాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): భూగర్భ జలాల పెంపునకు చెక్ డ్యాముల్లు దోహదం చేస్తాయని అందువల్ల వాటికి ప్రాధాన్యం ఇస్తున్నామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. వర్షపు నీరు వృథా కాకుండా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అపర భగీరథ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

జిల్లాలోని ధారూర్ మండలం దోర్నాల గ్రామంలో రెండు కోట్ల30 లక్షల 50 వేల రూపాయల నిధులతో నిర్మించనున్న చెక్ డ్యామ్, కోటి 61 లక్షల 50 వేల రూపాయలతో మరో చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో రూ.72 కోట్లతో చెక్ డ్యామ్‌ల నిర్మాణం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. అలాగే లాక్‌డౌన్ నేపథ్యంలో రోజువారి పనులు చేసుకునే వారితో పాటు చాలా మందికి వచ్చిన ఇబ్బందుల దృష్ట్యా సడలింపు ఇచ్చారు. ఈ వెసులుబాటును అవకాశంగా తీసుకొని నిర్లక్ష్యం చేయొద్దన్నారు.

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో రైతు ప్రభుత్వం నడుస్తున్నదని, ప్రతి రైతును రాజును చేసే లక్ష్యంతో ముందుకెళ్తుందని మంత్రి పేర్కొన్నారు.

రైతుల బాగు కోసమే సీఎం కేసీఆర్ తపన పడుతున్నారని అన్నారు. ఏరువాక వస్తే పండుగ చేసుకునేవాళ్లం అని ఇప్పుడు మళ్లీ ఆ పరిస్థితులు రావాలని ప్రభుత్వం చూస్తున్నదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో అపర భగీరథ ప్రయత్నం చేశారన్నారు. కొర్రలు తదితర వాటికి బాగా డిమాండ్ ఉందని, ఆ దిశగా వాటితో పాటు తెలంగాణ సోనాకు కూడా మన ప్రాం తంలో మంచి అవకాశం ఉందన్నారు. బంగారు తెలంగాణ రావాలంటే రైతు పండించిన పం టలకు రైతే ధర నిర్ణయించే స్థాయికి ఎదుగాలని అన్నారు. అందుకు మక్కజొన్న పంటకు బదులుగా ప్రభుత్వం నిర్దేశించిన పత్తి, కం దులు, పువ్వులు, కూరగాయలు, సన్నరకం వరి సాగుచేయాలని సూచించారు. రైతుల బాగు కోసమే పంటల మార్పిడి చేసుకోవాలని ప్రభుత్వ తపన అని సూచించారు. దేశంలో మొత్తం మీద రాష్ట్రంలో రైతులు పండించిన పత్తి పంటకు డిమాండ్ ఉందన్నారు. కంది పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను కూడా జిల్లాలో ఒకచోట 500 ఎకరాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందన్నారు. దేశానికి అన్నం పెట్టే దిశగా తెలంగాణ రైతులు ఎదుగాలన్నారు. రైతన్నలకు కేసీఆర్ వెన్నెముకలాంటి వారని.. అందుకు వారికి 24గంటల విద్యుత్‌ను ఇచ్చి వారికి భరోసా కల్పించిందని చెప్పారు.

వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం దోర్నాల గ్రామంలో నిర్మించనున్న చెక్ డ్యామ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కల్లాల నిర్మాణం

మంత్రివర్గ ఉపసంఘంలో చర్చ

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు కల్లాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని మంత్రినిరంజన్ రెడ్డి అన్నారు. రోడ్లపై ఆరబోస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లోని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశమైంది. మంత్రులు హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి జనార్దన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఉపాధి హామీ కింద హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో లక్ష కల్లాలు నిర్మించాలనే విషయంపై చర్చించారు. 45 సెంటీ మీటర్ల ఎత్తు 45 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టనున్నారు. ఒక్కో ప్లాట్ ఫామ్ నిర్మాణానికి రూ.46,045 అవుతుందని అంచనా వేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం కోసం మంత్రివర్గ ఉప సంఘం పలు నిర్ణయాలు తీసుకుంది. 2020 -21 ఏడాదికి గాను 40 నుంచి 45 లక్షల ఎకరాల్లో వరి సాగవుతు ందని అంచనా. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడానికి , దాచిపెట్టడానికి, సేంద్రియ ఎరువుల తయారీకి శాశ్వత నిర్మాణాలకు ప్రోత్సాహం. స్థానిక అవసరాల మేరకు ప్లాట్ ఫామ్‌ల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాలను సిఎం కెసిఆర్‌కు అంది స్తారు. దీంతో రైతులకు సంబంధించి ప్రధాన సమస్య తీరనుంది.

నిబంధనలు పాటించకుంటే మరోమారు లాక్‌డౌన్

మహాలో పెరుగుతున్న కేసులపై ఆందోళన
ప్రజలను హెచ్చరించిన సిఎం ఉద్ధవ్

ముంబై,జూన్11(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో కొవిడ్-19 నిబంధనలు పాటించకుంటే తిరిగి లాక్‌డౌన్‌ను విధించాల్సి వస్తుందని మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే ప్రజలను హెచ్చరించారు. కరోనా మహమ్మారి ఉధృతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందన్నారు. సడలింపులు ముప్పుగా మారాయని తేలితే మరోసారి లాక్‌డౌన్ విధిస్తామని స్పష్టం చేశారు. ప్రజలంతా పరిస్థితిని గమనించి, దయచేసి సామాజిక దూరం పాటించాలని ఆయన ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో లాక్‌డౌన్‌ను దశలవారీగా విధించడంతోపాటు దశలవారీగా ఎత్తివేస్తున్నామని ఠాక్రే పేర్కొన్నారు. ప్రమాదం ఇంకా తీవ్రస్థాయిలోనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనాతో పోరాడుతూ ఆర్థిక వ్యవస్థనూ గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. తామెప్పుడు ప్రజల ప్రయోజనం కోసమే పనిచేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుని సహకరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకూ మహారాష్ట్రలో 94,041 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా, 3,438 మంది మరణించారు. 44,517 మంది కోలుకున్నారు. ఇదిలా ఉండగా నిసర్గ తుఫాన్ కూడా రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందన్నారు. విద్యుత్ వ్యవస్థ దెబ్బతిన్నదని, భారీ సంఖ్యలో సాంకేతిక నిపుణులను ఉపయోగించి పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఆ మూడు ప్రాంతాలను భారత్ ఆక్రమించుకుంది

కాలాపానీ, లింపియదుర, లిపులేఖ్‌లపై కొత్త మ్యాపులు
నేపాల్ పార్లమెంట్ ఏకగ్రీవ ఆమోదం పొందింది: ప్రధాని



ఖాట్మండూ,జూన్11(ఆర్ఎన్ఎ): లిపులేఖ్, లింపియదుర, కాలాపానీ ప్రాంతాలను భారత్ ఆక్రమించిందని.. వాటిని నేపాల్ తిరిగి స్వాధీనం చేసుకోవాల్సి ఉందని ఆ దేశ ప్రధాని కేపీ శర్మ ఓలి పునరుద్ఘాటించారు. ఇందులో భాగంగా కొత్త మ్యాపుల రూపకల్పన చేసినట్లు పార్లమెంటులో వెల్లడించారు. లేని కాళీ నదిని సరిహద్దుని సృష్టించి దురాక్రమణకు పాల్పడి.. భారత్ అక్కడ బలగాలను మోహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్యపరమైన చర్చలకు తాము సిద్ధమేనని.. సామరస్యపూర్వకంగా ఆ మూడు ప్రాంతాలను తమకు అప్పగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాలాపానీ, లింపియదుర, లిపులేఖ్‌లను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ రూపొందించిన కొత్త మ్యాపుల ప్రచురణకు వీలుగా రాజ్యాంగ సవరణకై ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై పార్లమెంటులో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేపీ శర్మ ఓలి సమాధానమిచ్చారు. సరిహద్దుల వెంబడి నేపాల్ భూభాగంలో భారత్ డ్యామ్‌లు నిర్మిస్తోందని.. ఇరు దేశాల మధ్య ఇది ఉద్రిక్తతలకు దారి తీసిందని సభకు తెలిపారు. పొరుగు దేశంతో సత్సంబంధాలు కలిగి ఉన్న మీరు చట్ట ప్రకారం ఇలా చేయకూడదు. ఈ వివాదంపై భారత్‌ను మేము ఎన్నోసార్లు హెచ్చరించాం. ఇకపై వారి అన్యాయపూరిత చర్యలను సహించే ప్రసక్తే లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ మూడు ప్రాంతాలను స్వాధీనం చేసుకునే విషయంలో పార్టీలకు అతీతంగా నాయకులు, దేశం మొత్తం ఒకే మాటపై నిలబడిందని హర్షం వ్యక్తం చేశారు. టిబెట్ చేసిన తప్పిదాన్ని నేపాల్ పునరావృతం చేయకూడదన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యలపై కేపీ శర్మ ఓలి అసహనం వ్యక్తం చేశారు. ఒకవేళ ఆయన నిజంగా ఇలా అన్నట్లయితే.. అది నేపాల్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించినట్లే అంటూ యోగి వ్యాఖ్యలను ఖండించారు. కాగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో నేపాల్ అధ్యక్షురాలు బిద్యా దేవీ భండారీ సంతకంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చనుంది. దీంతో ఆ మూడు ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటూ నేపాల్ రూపొందించిన మ్యాపులను ప్రచురించేందుకు మార్గం సుగమం కానుంది. మరోవైపు.. నేపాల్‌లో జరుగుతున్న పరిణామాలను భారత్ నిశితంగా పరిశీలిస్తోందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

తెలంగాణకు చేరుకున్న నైరుతి

పలు జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు
భద్రాద్రి జిల్లాలో పొంగుతున్న వాగులు
వర్షంతో హైదరాబాద్‌లోనూ చల్లబడ్డ వాతావరణం

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. నిజామాబాద్, పెద్దపల్లి జిల్లా వరకు రుతుపవనాలు విస్తరించాయి. రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. వాస్తవానికి గత రెండు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ముసురు కురుస్తున్నది. అల్పపీడన ప్రభావంతో మంగళవారం రాత్రి మొదలైన వాన బుధవారం సాయంత్రం దాకా కురిసింది. భద్రాద్రి జిల్లాలో ఎగువన కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గుండాల, అల్లపల్లి మండలాల్లో వాగులు పొంగుతున్నాయి. కిన్నెరసాని, మల్లన్నవాగు, ఏడుమెలి కలవాగుకు వరద ఉధృతి అధికంగా ఉంది. దీంతో గుండాల నుంచి మణుగూరు, నర్సంపేట, వరంగల్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో గత రాత్రి కురిసిన వానతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో సాధారణం కంటే రెట్టింపుగా వర్షపాతం నమోదు అయ్యింది. గత రెండేళ్లతో పోలిస్తే ఈ సారి అత్యధిక స్థాయిలో వర్షపాతం నమోదు అవడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో జూన్ 1 నుండి 11 వరకు సాధారణ వర్షపాతం 37 మిల్లీమీటర్లు కాగా, అధికంగా 79 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. మెదక్ జిల్లాలో సాధారణ వర్షాపాతం 42.7 మిల్లీమీటర్లు కాగా, 88.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సిద్ధిపేట జిల్లాలో సాధారణ వర్షపాతం 23.6 మిల్లీమీటర్లు కాగా... అత్యధికంగా 66.6 మిల్లి మీటర్ల మేర వర్షపాతం నమోదు అయ్యింది. నిర్మల్ జిల్లాలోని ముధోల్‌లో ఉదయం నుంచి ఏకధాటిగా వర్షం కురుస్తోంది. ముధోల్ మండలంలో రాయితీ సొయా విత్తనాలు పంపిణీ కావడంతో వ్యవసాయ కార్యాలయం వద్ద టోకెన్ల కోసం రైతులు బారులు తీరారు. వర్షంలోనూ క్యూలైన్‌లో రైతులు నిలుచున్నారు. వికారబాద్ జిల్లాలో ఓ మోస్తరు వర్షం పడింది. అన్ని మండలాల్లో తెల్లవారుజామున చిరుజల్లులతో కూడిన వర్షం కురువగా, సాయంత్రం కూడా ఓ మోస్తరు వర్షం కురిసింది. ఇప్పటికే దుక్కి దున్ని విత్తనాలను నాటేందుకు వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఓ మోస్తరు వర్షం మాత్రమే కురియడంతో కాబట్టి ఇప్పుడే ఎవరూ విత్తనాలను నాటోద్దని జిల్లా వ్యవసాయాధికారులు సూచిస్తున్నారుప్రధానంగా 60 నుంచి 70 మి.మీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతనే విత్తనాలను నాటితే నాటిన ప్రతీ విత్తనం మొలకెత్తే అవకాశముంటుందంటున్నారు. మరోవైపు జిల్లాలో వానకాలం సీజన్‌లో 4.80 లక్షల ఎకరాల్లో ఆయా పంటలు సాగవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. అదేవిధంగా జిల్లాలో సరిపోను ఎరువులు, విత్తనాలను కూడా అందుబాటులో ఉంచారు. మరో ఒకట్రెండు మంచి వానలు కురిసిన అనంతరమే విత్తనాలను నాటాలన్నారు. ఒకవేళ ఇప్పుడే విత్తనాలను నాటితే విత్తనాలు మొలకెత్తవని, మళ్లీ విత్తనాలను నాటాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రైతులందరూ పత్తి, కంది పంటలను సాగు చేయాలన్నారు. వానకాలం సీజన్‌లో సాగు చేసే పంటలకు సరిపడా ఎరువులు, విత్తనాలను జిల్లాలో అందుబాటులో ఉంచామని వ్యవసాయాధికారి గోపాల్ వెల్లడించారు.

తెలంగాణలో పెరుగుతున్న కేసుల సంఖ్య

ఉద్యోగుల్లోనూ కరోనా కలవరం
జిల్లాల్లోనూ మొదలైన ఆందోళన

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనా ఉధృతి కొనసాగుతోంది. అన్ని శాఖల ఉద్యోగులను కరోనా కలవర పరుస్తోంది. భారీ సంఖ్యలో కేసులు నమోదువుతున్నాయి. మరణాల సంఖ్య కూడా పెరుగుతోంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్‌లో కరోనా విరుచుకుపడుతోంది. ఎర్రగడ్డ ఛాతీ ఆస్పత్రిలో ఇద్దరు ప్రొఫెసర్లు, ఆస్పత్రిలోని పరిపాలనా సిబ్బందికి పాజిటీవ్‌గా తేలింది. జీహెచ్ ఎంసీ కేంద్ర కార్యాలయంలో మేయర్ పేషీ అటెండర్‌కు వైరస్ నిర్ధారణ అయింది. మేయర్ బొంతు రామ్మోహన్ సైతం కార్యాలయానికి వచ్చారు. దీంతో మేయర్ పేషీ ఉద్యోగులు 14 రోజులు హోం క్వారంటైన్‌లో ఉండాలని సూచించారు. ఖైరతాబాత్, రాజేంద్రనగర్ సర్కిళ్లలో ముగ్గురికి, అంబర్ పేట ఠాణా పరిధిలో 8 కేసులు నమోదయ్యాయి. మలక్ పేటలోని వేర్వేరు ప్రాంతాల్లో 8 మంది వైరస్‌కు గురయ్యారు. ఓ వైద్యాధికారిణికి పాజిటీవ్‌గా తేలింది. ప్రైమరీ కాంటాక్ట్‌లో ఉన్న ఆమె భర్తకు సోకింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఓ వ్యాపారికి పాజిటీవ్ వచ్చింది. హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు పోలీసులకు కరోనా నిర్ధారణ అయింది.

వ్యాపారి విందులో ఇద్దరికి కరోనా పాజిటివ్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఓ వ్యాపారి గెట్ టు గెదర్ పార్టీ ఆ కుటుంబంలో ఆందోళనకు గురిచేసింది. వ్యాపారి ఇచ్చిన విందు కార్యక్రమానికి ఇతర ప్రాంతాల నుంచి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. కాగా వచ్చిన వారిలో ఇద్దరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఒకరు ఆర్మూర్ వ్యక్తి కాగా మరొకరు మెదక్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇద్దరికి కరోనా పాజిటివ్ రావడంతో వ్యాపారి కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముందస్తు చర్యగా పరీక్షల కోసం ఇద్దరు కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు వెళ్లారు. మరో నలుగురు హోం క్వారంటైన్‌లోకి వెళ్లారు. ప్రైమరీ కాంటాక్టులపై అధికారులు విచారణ చేస్తున్నారు.

తొమ్మిదో తరగతి విద్యార్థికి కరోనా

సిద్దిపేట జిల్లాలో మరోసారి కరోనా కేసులు కలకలం సృష్టించాయి. మిరుదొడ్డి మండల పరిధిలోని జంగంపల్లి గ్రామానికి చెందిన జెడ్పీ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి అఖిల్ గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఇరవై రోజుల నుంచి హైదరాబాద్ లోని ఎంఎన్ జే క్యాన్సర్ దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు. అఖిల్ కు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించగా కరోనా వైరస్ సోకిందని మిరుదొడ్డి, భూంపల్లి దవాఖాన వైద్యాధికారి మల్లికార్జున్ వెల్లడించారు.

కానిస్టేబుల్‌కు పాజిటివ్

ఉమ్మడి వరంగల్‌లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఏటూరునాగారం మండలం గోగుపల్లి శివాపురం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నర్సింగరావుకు కరోనా ఉన్నట్లు తేలింది. హైదరాబాద్ 16వ బెటాలియన్‌లో నర్సింగరావు విధులు నిర్వహిస్తున్నారు. అలాగే వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేటకు చెందిన షకీల్‌కు కరోనా పాజిటివ్‌ఉన్నట్లు తేలింది. ఎంజీఎంలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఎంజీఎంలో మొత్తం నాలుగు యాక్టివ్ కేసులకు చికిత్స అందిస్తున్నారు.

సిమెంట్ ధరలు తగ్గించండి

-పరిశ్రమల యాజమాన్యాలకు మంత్రుల వినతి

హైకదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): సిమెంట్ ధరను తగ్గించాలని మంత్రులు కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డి కంపెనీల ప్రతినిధులను కోరారు. నిర్మాణ రంగం పుంజుకునేలా సహకరించాలని అన్నారు. ఈ మేరకు సిమెంట్ కంపెనీల ప్రతినిధులతో మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి సమావేశమయ్యారు.ప్రభుత్వ సూచనలకు సిమెంట్ కంపెనీలు సానుకూలంగా స్పందించాయి. వచ్చే వారంలో ఏ మేరకు ధర తగ్గించే విషయాన్ని తెలియజేస్తామని కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వానికి తెలియజేశారు. మరో మూడేళ్లపాటు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంతోపాటు ప్రభుత్వపథకాలకు రూ.230కి ఒక సిమెంట్ బస్తా ఇచ్చేందుకు సిమెంట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు సమాచారం. హుజూర్‌నగర్ ప్రాంతంలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాల్సి ఉందని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ తెలిపారు. యువతకు శిక్షణ ఇచ్చేందుకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణా సంస్థ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్, మేయర్ బొంతు రామ్మోహన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పూజల కోసమే తెరుచుకోనున్న శబరిమల ఆలయం

-భక్తులకు ప్రవేశం లేదన్న మంత్రి

తిరువనంతపురం,జూన్11(ఆర్ఎన్ఎ): శబరిమల ఆలయాన్ని 14వ తేదీ నుంచి తెరవడం లేదని దేవస్థానం బోర్డు పేర్కొన్నది. కేవలం పూజల కోసం మాత్రమే తెరుస్తున్నట్లు ప్రకటించారు. కరోనా వైరస్ నేపథ్యంలో ఆలయంలోకి భక్తుల ప్రవేశాన్ని రద్దు చేశారు. ఈనెల 14వ తేదీ నుంచి ఆలయంలో కేవలం పూజలు మాత్రమే నిర్వహిస్తారని కేరళ దేవాదాయశాఖ మంత్రి కడకంపల్లి సురేంద్రన్ తెలిపారు. దేవస్థాన ప్రధాన పూజారులతో చర్చలు నిర్వహించిన అనంతరం మంత్రి ఈ విషయాన్ని తెలిపారు. శబరిమల తంత్రి, త్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మాస పూజల కోసం ఆలయాన్ని తెరవాల్సి ఉండగా, ప్రస్తుతం ఉన్న పరిస్థితి దృష్ట్యా.. భక్తులకు ఆలయ అనుమతి కల్పించడం లేదన్నారు. శబరిమల ఆలయంలో జరగాల్సిన ఉత్సవాన్ని కూడా వాయిదా వేస్తున్నట్లు మంత్రి సరేంద్రన్ తెలిపారు. కేవలం నిత్య పూజల అనంతరం తిరిగి మూసేస్తారని అన్నారు. భక్తులు ఈ విషయం గమనించి దర్శనం కోసం ఎవరు కూడా రావద్దన్నారు.

ఐదురుగు నక్సల్స్ లొంగుబాటు

రాయ్‌పూర్,జూన్11(ఆర్ఎన్ఎ): ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఐదుగురు నక్సల్స్ లొంగిపోయారు. జిల్లా ఎస్ఎస్పీ సిద్ధార్థ తివారీ, ఎస్పీ సాలాభ్ సిన్హా సెంట్రల్ రిజర్వర్ పోలీసు ఫోర్స్ ఎదుట నక్సల్స్ సరెండర్ అయ్యారు. ఈ నలుగురిలో ఒక మహిళా నక్సలైట్ ఉన్నారు. వీరిలో ఇద్దరి తలపై రూ. 5 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ఉపాధి కల్పిస్తామని పోలీసులు భరోసానిచ్చారు.

బండిచెరువు ముంపు నుంచి రోణ

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో ట్రాఫిక్ మళ్లింపు

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో వరద ముంపును నివారించుటకు బండచెరువు నుండి వచ్చే నాలాను 2 కి. మీ. మళ్లించనున్నట్లు జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు. గురువారం ఉదయం ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో రూ 40.కోట్లతో చేపట్టిన రైల్వే అండర్ బ్రిడ్జి, రోడ్డు విస్తరణ పనులను మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కమిషనర్ లోకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ బండ చెరువు నుండి వస్తున్న వరద నీటితో ఈస్ట్ ఆనంద్ బాగ్‌లోని పలు కాలనీలు ముంపుకు గురవుతున్నాయన్నారు. రోడ్లు కూడా ఇరుకుగా ఉండటం వలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నాలా మళ్ళినీపు, విస్తరణ తప్పనిసరిగా మారిందని తెలిపారు. రైల్వే అండర్ బ్రిడ్జి పార్ట్ వరకు రైల్వే గూడ్స్ రైళు నడుస్తున్నాయన్నారు. దానికి రెండు వైపులా మంజూరు చేసిన అప్రోచ్ రోడ్లు, రిటైలింగ్ వాల్, మీడియమ్స్ పనులు ఏప్రిల్, మే నెలలలో వేగంగా జరిగాయని... అదనంగా మరో 150-200 మందిని తెచ్చుకుని అన్ని వైపులా ఏకకాలంలో పనులు కొనసాగించాలని బొంతు రామ్మోహన్ తెలిపారు.

చరిత్రలో నేటినిజం



దేశంలో కరోనా దోబూచులాట

నేటినిజం
శుక్రవారం 12-6-2020

ఓ వైపు కరోనా కేసుల్లో కోలుకున్న వారి సంఖ్య పెరుగుతోందని ప్రభుత్వం అంటోంది. మరోవైపు రోజు రోజుకూ కేసుల సంఖ్యతో పాటు మరణాలూ పెరుగుతున్నాయి. ఇప్పుడు ఎక్కడ ఎవరివల్ల కరోనా సోకు తుందో తెలియడం లేదు. ఇంతకాలం కరోనా వస్తే ఎవరి ద్వారా వచ్చిందో కాంటాక్ట్‌ను పట్టుకునే ప్రయత్నం జరిగింది. ఇప్పుడా అవకాశం లేకుండా పోయింది. లాక్‌డౌన్ నిబంధనలు సడలించడంతో జనసంచారం పెరగడంతో ఎవరికి కరోనా ఉందో లేదో తెలియని దుస్థితి ఏర్పడింది. మరోవైపు దేశరాజధాని ఢిల్లీవాసులకు ప్రాణాంతక కరోనా వైరస్ కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. రోజులు గడుస్తున్న కొద్దీ కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. తాజాగా ఢిల్లీ వైద్యశాఖాధికారులు వెల్లడించిన గణాంకాల ప్రకారం.. పాజిటివ్ కేసుల సంఖ్య 32,810 చేరింది. బుధవారం ఒక్క రోజే 1370కి పైగా కరోనా కేసులు నిర్ధారణ కావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు మరణాల సంఖ్యా అంతే పెరుగుతోంది. వైరస్‌సోకి ఇప్పటి వరకు 984 మంది మృత్యువాతపడ్డారు. ఇక జూలై చివరిలోపు ఒక్క ఢిల్లీలోనే పాజిటివ్ కేసుల సంఖ్య 5లక్షలు దాటే అవకాశం ఉందని వైద్య అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం మరింత అప్రమత్తం అయ్యింది. వైరస్ బాధితుల సంఖ్య పెరుగుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. మరోవైపు దేశ వ్యాప్తంగా కరోనా విజృంభిస్తోంది. లాక్‌డౌన్ ఆంక్షలు ఒక్కొక్కటిగా సడలిస్తూ ఉండడంతో వైరస్ కూడా విస్తరిస్తోంది.

24 గంటల్లో 9,985 కేసులు నమోదు కావడంతో దేశ వ్యాప్తంగా కేసుల సంఖ్య 2,76,583కి చేరుకుంది. అయితే కరోనా బారినుంచి కోలుకుంటున్న వారి సంఖ్య దేశంలో క్రమంగా పెరుగుతున్నట్లు ఆరోగ్య శృాఖ వెల్లడించింది. దేశంలో కరోనా ప్రభావం మొదలైనప్పటి నుంచి తొలిసారిగా చికిత్స తీసుకుంటున్న వారి కంటే కోలుకున్న రోగుల సంఖ్య పెరిగింది. కరోనా విలయ తాండవంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు ఈ వార్త కొంత ఉపశమనాన్నిస్తున్నది. బుధవారానికి మొత్తం పాజిటివ్ కేసులు 2.7 లక్షలు దాటగా, వారిలో 1,35,205 మంది రోగులు కోలుకు న్నారు. 1,33,632 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఈ విధంగా చికిత్స తీసుకుంటున్న వారి కంటే కోలుకున్న వారి సంఖ్య పెరిగినట్లయింది. మొత్తం కరోనా కేసుల్లో కోలుకున్న రోగుల సంఖ్య 48.99 శాతంగా నిలిచింది. వైరస్ నుంచి రోజురోజుకు కోలుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నదని సఫ్దర్‌గంజ్ దవాఖానలో పల్మొనారీ, క్రిటికల్ కేర్ అండ్ స్లీప్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ నీరజ్ గుప్తా తెలిపారు. అధిక కేసుల నమోదుతో భారీ సంఖ్యలో మరణాలు అవకాశమున్నదని గుప్తా తెలిపారు. 20 శాతం మంది మాత్రమే ఆరోగ్య సమస్యలతో దవాఖానల్లో చేరుతున్నారని వెల్లడించారు. దవాఖానాల్లో చేరిన వారిలో కేవలం ఐదు శాతం మంది రోగులకే ఐసీయూ వార్డుల్లో చికిత్స అవసరం ఉంటున్నదని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. దేశంలోని మొత్తం కేసుల్లో మూడింట ఒక వంతు కేసులు జూన్‌లోనే నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్నది. జూన్ 1 నుంచి 10వ తేదీవరకు పదిరోజుల్లోనే కొత్తగా 90 వేల కేసులు నమోదు అయ్యాయని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. అలాగే, దేశంలోని మొత్తం మరణాల్లో మూడింట ఒకవంతు మరణాలు కూడా గత పదిరోజుల్లోనే నమోదై నట్టు వెల్లడించింది. దేశంలో తొలి కరోనా కేసు జనవరి 30న వెలుగుచూసింది. కేసుల సంఖ్య లక్షకు చేరుకోవడానికి వందకు పైగా రోజులు పట్టింది. కరోనా మరణాల్లో దేశం 12వ స్థానంలో ఉండగా, రికవరీలో

తొమ్మిదో స్థానానికి చేరుకోవడం కొంత ఊరటను కలిగిస్తున్నది. అయితే లాక్‌డౌన్ సడలింపులతో మళ్లీ సాధారణస్థాయిలో ప్రజల కార్యకలాపాలు మొదలయ్యాయి. ప్రజలు రక్షణ చర్యలను పెద్దగా పట్టించు చోటుచేసుకుంటాయే వోనని ఆందోళనకు గురవుతున్న ప్రజలకు తాజాగా కోలుకుంటున్న రోగుల గణాంకాలు భవితవ్యంపై ఆశలు రేకెత్తిస్తున్నా యన్నారు. ఈ గణాంకాల ప్రకారం 80 శాతం కేసుల్లో స్వల్ప అస్వస్థత నమోదవు తున్నది. వీరందరూ వందశాతం కోలుకునే కోవడం లేదు. దీంతో కూరగాయలు, పళ్లు, పూలు, మాంసాహారం అమ్మే వారి నుంచి సోకుతుందన్న అనుమానాలు ఉన్నాయి. వారిలో ఎవిరికైనా కరోనా ఉంటే సామాన్యులకు కూడా అంటుకునే ప్రమాదం ఉంది. దీంతో ఏ మూలనుంచి కరోనా పొంచి ఉందో గుర్తించడం కష్టంగా మారింది. ఒక వ్యక్తికి వైరస్ సోకితే, అతను ఆ వైరస్ నుంచి కోలుకునేందుకు రెండు వారాల సమయం పడుతుంది. ఆ సమయంలో అతను కనీసం పది మంది వరకు వైరస్‌ను అంటిస్తారని, ఆ రకంగా ప్రస్తుత పరిస్థితి ఆధారంగా అంచనా వేస్తున్నారు. దేశంలో మాత్రం ప్రస్తుతం వైరస్ సంక్రమణ జరుగుతోందని, కానీ అది సామూహిక వ్యాపా కాదా అన్న విషయాన్ని మాత్రం కేంద్ర ప్రభుత్వమే తేల్చాల్సి ఉంటుంది. లాక్‌డౌన్ నిబంధనలు వున్నా ప్రభుత్వాలిచ్చిన వెసులుబాట్లు ఆసరా చేసుకుని దైనందిన కార్యకలాపాలు మునుపటిలాగే మొదలయ్యాయి. ఇంకా వ్యాపార, వాణిజ్య, ఉత్పాదక కార్యకలాపాలు మందకొడిగానే వున్నా..పొరుల కదలికలు మాత్రం ఆగడం లేదు. చాలా చోట్ల భౌతిక దూరం పాటించడంలో శ్రద్ధ తగ్గింది. ప్రభుత్వాలే ఇందుకు కారణం కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. రైల్వే స్టేషన్లలో, బస్టాండ్లలో యథాప్రకారం జనం చాలా దగ్గరగా మసులుతున్నా క్రమబద్ధీకరించడం కనబడడం లేదు. ప్రభుత్వాలు వెసులుబాట్లు ఇచ్చాయి గనుక కరోనా కేసుల సంఖ్య పెరగొచ్చునని ముందు అనుకున్నట్లే ఆ ప్రమాదం ముంచుకొస్తోంది. పర్యావరణానికి హాని చేకూర్చే విధానాలకు స్వస్తి చెప్పడం, ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు మానుకోవడం, రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి ప్రాధాన్యమీయడం ప్రస్తుత అవసరం. రోజురోజుకు బయట పడుతున్న కేసుల సంఖ్యను చూస్తుంటే అతిజాగ్రత్తలు అవసరం అని హెచ్చరిస్తున్నాయి.

జర్నలిస్టులను ఆదుకోండి

జర్నలిస్టులకు కరోనా టెస్టులు చేయాలి
మనోజ్ కుటుంబానికి 50లక్షల పరిహారం
-సిఎం కెసిఆర్‌కు ఎంపి రేవంత్ లేఖ

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): జర్నలిస్టులను ఆదుకోవాలంటూ సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి లేఖ రాశారు. కరోనా కాలంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా జర్నలిస్టులు పనిచేస్తున్నారని లేఖలో తెలిపారు. కష్ట కాలంలో పనిచేస్తూ ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తున్నారని చెప్పారు. మీడియా ప్రతినిధులకు కరోనా రావడం ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన జర్నలిస్ట్ మనోజ్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. అలాగే కరోనా కాలంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు నెలకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా జర్నలిస్టులందరికీ రూ.50 లక్షల బీమా కల్పించాలని లేఖలో రేవంత్‌రెడ్డి కోరారు. ఇటీవల కరోనా సోకి మృతిచెందిన తెలుగు జర్నలిస్ట్ మనోజ్ కుమార్ మృతిపై కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం వెంటనే మనోజ్ కుటుంబానికిరూ.50లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రతి జర్నలిస్ట్‌కు ఉచితంగా కరోనా టెస్టులు చేయాలని సీఎం కేసీఆర్ కు రేవంత్ రెడ్డి లేఖ

రాశారు. కరోనా సమయంలో జర్నలిస్టుల భద్రత, సహకారం గురించి.. లేఖలో ప్రస్తావిస్తూ? ఒక్క అక్షరం లక్ష మెదళ్లను కదిలిస్తుంది. ఈ ఒక్క వాఖ్యం చాలు సమాజంలో విలేకరుల పాత్ర ఏమిటి అన్నది చెప్పడానికి. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అనిర్వచనీయం. అత్తెసరు జీతాలు, అర్దాకలి జీవితాలతో అనుక్షణం ప్రజలకు సమాచారం చేరవేయడమే శ్వాసగా, ధ్యాసగా మీడియా ప్రతినిధులు పని చేస్తున్నారు.

కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఉండి, సాహసోపేతంగా విధులు నిర్వహిస్తున్నారు. కష్టకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాజా పరిస్థితుల పై క్షణక్షణం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు మీడియా ప్రతినిధులు కరోనా బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. యువ విలేకరి మనోజ్ కుమార్ కరోనా సోకి మరణించిన సందర్భం హృదయాన్ని కలచివేసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జర్నలిస్టుల భద్రత విషయంలో తక్షణం చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ప్రతి జర్నలిస్టు మిత్రుడికి ఉచితంగా కరోనా పరీక్షలు నిర్వహించాలి. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఈ సంక్షోభ సమయంలో నెలకు రూ.10 వేలు ఆర్థిక సాయం చేయాలి. ఇటీవల మృతి చెందిన మనోజ్ కుమార్ కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలి. వీటి పై తక్షణం స్పందించాల్సిందిగా సీఎం కేసీఆర్ ను డిమాండ్ చేస్తున్నాను. లేనిపక్షంలో జర్నలిస్టు సమాజంలో మీరు మానవత్వం లేని మనిషిగా మిగిలిపోతారని హెచ్చరిస్తున్నాను. అని రేవంత్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

రైతుదంపతుల హత్యకేసులో నిందితుల అరెస్ట్

-పొలం గొడవలే కారణమని వెల్లడించిన పోలీసులు

కరీంనగర్,జూన్11(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో సంచలనం సృష్టించిన వృద్ధ దంపతుల హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు మీడియాకు వివరాలు వెల్లడించారు. వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పూరెళ్ల సుశీల, పోచయ్య దంపతులకు ఇదే ఊరిలో పన్నెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. తమ భూమి పక్కనే ఉన్న ఇదే గ్రామానికి చెందిన ఓదెలుతో గత 20 ఏండ్లుగా 8 గుంటల భూమి విషయంలో వివాదం నడుస్తోంది. పలుసార్లు పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు నమోదయ్యాయి. కోర్టులో కూడా కేసులు విచారణలో ఉన్నాయి. అయితే ఇద్దరి మధ్య వివాదంలో ఉన్న భూమిలో పోచయ్య దున్నించే ప్రయత్నం చేయగా..విషయం తెలిసిన ఓదెలు అతని ఇద్దరు కుమారులు హనుమంతు, రాజేష్ అక్కడికి వచ్చి పోచయ్యతో గొడవకు దిగారు. దీంతో గొడవ పెరగడంతో పోచయ్యను గొడ్డలితో నరికి చంపారు. మధ్యలో వచ్చిన పోచయ్య భార్యను కత్తులతో గొంతు కోసి హతమార్చారు. అనంతరం వీణవంక పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేసు విచారణ చేసిన పోలీసులు 24 గంటలు గడవక ముందే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

భర్త వేదింపులతో విసిగిపోయిన భార్య

-పడుకుని ఉండగా గొంతుకోసి హత్య

వనపర్తి,జూన్11(ఆర్ఎన్ఎ): అనుమానంతో నిత్యం వేధిస్తున్న భర్తను దారుణంగా హత్య చేసిందోభార్య. ఈ ఘటన వనపర్తి జిల్లా పెద్దమందండి మండలం స్కూల్ తండాలో చోటు చేసుకుంది. స్కూల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పుల్యాతండాకు చెందిన మెగావత్ బాల్య నాయక్, భార్య మణెమ్మతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుండగా లాక్‌డౌన్‌తో పనిలేక దంపతులిద్దరూ సొంత తండాకు తిరిగి వచ్చారు. భార్యపై నిత్యం అనుమానంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుండగా విసుగు చెందిన భార్య మణెమ్మ మంగళవారం రాత్రి నిద్రిస్తున్న భర్త బాల్య నాయక్ గొంతు కోసి హత్య చేసిందని ఎస్సై రాము తెలిపారు. హత్యలో కూతురు ప్రమేయం కూడా ఉందని ఆయన వివరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తెలుగు వారిని రప్పించేందుకు మరిన్ని విమానాలు

-కేంద్రానికి లేఖ రాసిన సిఎం జగన్

అమరావతి,జూన్11(ఆర్ఎన్ఎ): విదేశాల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని స్వస్థలాలకు తీసుకురావాలని ఏపీ సీఎం జగన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం కేంద్ర విదేశాంగ శాఖకు ఒక లేఖను రాసారు. లాక్‌డౌన్‌తో సింగపూర్, గల్ఫ్, ఇతర దేశాల్లో అనేక మంది తెలుగువారు అక్కడే ఉండి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. 'వందే భారత్' మిషన్ పేరిట ప్రారంభించిన విమాన సేవలను ఉపయోగించి తెలుగువారిని స్వదేశానికి తీసుకురావాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. లాక్‌డౌన్ కారణంగా విదేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని రప్పించేందుకు మరిన్ని విమానసర్వీసులను నడపాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్, సింగపూర్ దేశాల్లో ఎక్కువ మంది తెలుగువారు చిక్కుకుపోయారని వారందరినీ తరలించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

పచ్చదనమే లక్ష్యంగా హరితహారం

తెలంగాణ ప్రభుత్వ చర్యలపై కేంద్రం సంతృప్తి2
రహదారులకిరువైపులా పచ్చదనంతో కళకళలాడేలా పెంపకం

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): పచ్చదనం దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్రం ఇప్పటికే ప్రశంసించింది. హరితహారంతో తెలంగాణ గత ఆరేళ్లుగా మంచి ఫలితాలను సాధించింది. గజ్వేల్‌లో సామాజిక అడవుల పెంపకం మంచి ఫలితాలను ఇచ్చి, ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచింది. దీంతో ఈ నెల 20 నుంచి మరోమారు హరితహారం కోసం తెలంగాణ సిద్ధం అవుతోంది. మొక్కలు నాటడం, వాటిని సాకడంపై ప్రధానంగా దృష్టి సారించడంతో నాటిన మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. అలాగే జాతీయ రహదారులను ఆనుకుని మొక్కల పెంపకం పెద్దెత్తున చేపడుతున్నారు. ప్రభుత్వ చర్యలు బాగున్నాయని గతంలో నేషనల్ హై వేస్ అథారిటీ గ్రీన్ మిషన్ సలహాదారు ఏకే భట్టాచార్య ప్రశంసించారు. జాతీయ రహదారుల నిర్మాణం, పచ్చదనం ఆవశ్యకతను తెలంగాణ గుర్తించి ముందుకు వెళుతోందని గుర్తించారు. భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా జాతీయ రహదారులు నిర్మించటం ఎంత ప్రధానమో, వాటి వెంట పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తూ పర్యావరణాన్ని రక్షించుకోవటం కూడా అంతే ముఖ్యం.దేశ వ్యాప్తంగా జాతీయ రహదారుల విస్తరణ వేగంగా జరుగుతోంది. తెలంగాణలో పెద్ద సంఖ్యలో జరుగుతున్న జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర సహకరిస్తోంది. . దేశవ్యాప్తంగా ఉన్న ట్రాఫిక్ లో 40 శాతం నిత్యం జాతీయ రహదారుల గుండా వెళ్తోంది. ఉపాధి, అభివృద్ధికి ఈ రహదారులు మార్గాలుగా మారాయి. వచ్చే పదేళ్లలో ఈ విస్తరణ వేగాన్ని మరింత పెంచాలన్న నీతి అయోగ్ ఇప్పటికే సూచనలు చేసింది. జాతీయ రహదారులు పెరిగితే అదే స్థాయిలో ట్రాఫిక్ తో పాటు, అవి వెలువరించే కర్భన ఉద్గారాలు కూడా పెరుగుతాయి. వీటి ప్రభావాన్ని తగ్గించటంమే మిషన్ గ్రీన్ హై వేస్ లక్ష్యం. రోడ్ల విస్తరణలో చెట్ల తొలగింపును వీలైనంత తగ్గించటం, అవసరమయితే భారీ చెట్లను మరోచోట నాటే పద్ధతైన ట్రాన్స్ ప్లాంటేషన్‌కు వెళ్లటం, నిర్మాణం పూర్తయిన రోడ్ల వెంట పెద్ద సంఖ్యలో చెట్లను పెంచటం ఈ సమస్యకు పరిష్కారంగా పనిచేస్తున్నారు. అభివృద్ధి, రోడ్ల నిర్మాణం వల్ల వన్యప్రాణులను నష్టం కలగకుండా చూడాల్సి ఉంది. పచ్చదనం కోసం తీసుకుంటున్న చర్యల్లో కార్పోరేట్, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రజా భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడంతో సమస్యను అధిగమించేలా చేయాల్సి ఉంటుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం ద్వారా జాతీయ రహదారుల వెంట మొకకల పెంపకం మంచి ఫలితాలను ఇస్తోంది. పచ్చదనాన్ని కోరుకునే నాయకుడిగా కెసిఆర్ చేస్తున్న కృషి వల్ల తెలంగాణలో మొక్కల పెంపకం ఏటా పెరుగుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు రాష్ట్రంలో పచ్చదనానికి ఇస్తున్న ప్రాధాన్యతను అటవీ శాఖ అధికారులు గుర్తించి ముందుకు సాగుతున్నారు. హైదరాబాద్- విజయవాడ , హైదరాబాద్-బెంగుళూరు జాతీయ రహ దారుల వెంట ఇప్పటికే పచ్చదనం కోసం అటవీశాఖ చేపట్టిన మొక్కల పెంపకంతో ఈ ప్రాంతం పచ్చగా కనిపిస్తోంది. జాతీయ రహదారుల నిర్వహణ చూస్తున్న ఏజెన్సీలు భద్రతతో పాటు, అటవీ శాఖ నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను కూడా పంచుకోవాల్సి ఉంది.

అటవీ శాఖ కొత్త పద్ధతిలో చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్ మంచి ఫలితాలు ఇస్తోంది. హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారి యాదగిరిగుట్ట వరకు పూర్తి అయినందున అక్కడి వరకు వెంటనే గ్రీనరీ చర్యలతో పాటు, వరంగల్ దాకా భవిష్యత్‌లో మొక్కల పెంపకం, హైదరాబాద్-అదిలాబాద్ రహదారి వెంట అదనపు పచ్చదనం కోసం ప్రతిపాదనలు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి నివేదించింది.

సత్ఫలితాలనిస్తున్న పోలీసులకు ప్రథమచికిత్సలపై శిక్షణ

కరీంనగర్,జూన్ 11(నేటినిజం ప్రతినిధి):రోడ్డుప్రమాదాల సందర్భంగా ప్రాణాపాయస్థితిలో ఉన్న క్షతగాత్రులకు సత్వరం ప్రథమచికిత్స అందిస్తూ వారిని ప్రాణాపాయం నుండి రక్షింస్తూ కరీంనగర్ కమిషనరేట్‌లోని పోలీసులు ముందుకు సాగుతున్నారు. రోడ్డుప్రమాదాలు సంభవించిన సందర్భాలలో క్షతగాత్రులకు ప్రథమచికిత్స అందించడం కోసం కమిషనరేట్‌లోని బ్లూకోల్ట్స్, పెట్రోకార్ విభాగాలకు చెందిన పోలీసులకు ప్రథమచికిత్స నిర్వాహణపై గతసంవత్సరం రెండురోజులపాటు రెండువిడతలుగా నిర్వహించిన శిక్షణలు సత్ఫలితాలనిస్తున్నాయి.

తాజాగా బుధవారం రాత్రి 09గంటల ప్రాంతంలో రామడుగు మండలంలోని లక్ష్మిపూర్ గ్రామానికి చెందిన కనుకం స్వామి(40) వాహనం అదుపుతప్పి కిందపడి శ్వాసకోవడంలో పడుతున్న ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఓవ్యక్తి రామడుగు ఎస్ఐ గొల్లపల్లి అనూషకు సమాచారం అందించారు. సత్వరం స్పందించిన ఆ అధికారిణి వెంటనే పెట్రోకార్, బ్లూకోల్ట్స్ విభాగాలకు చెందిన పోలీసులను అప్రమత్తం చేశారు. ఆ సమయంలో పెట్రోకార్ విధుల్లో ఉన్న డ్రైవర్ శ్రీరాముల భగవాన్ నిమిషాల వ్యవధిలో సదరుప్రాంతానికి చేరుకుని ముక్కులోనుండిరక్తస్రావం జరుగడంద్వారా శ్వాసపరమైన ఇబ్బందిని ఎదుర్కొంటున్నాడని గుర్తించి తలభాగాన్ని పెకెత్తి శ్వాసను అందించే చర్యను కొనసాగిస్తూ 108కు సమాచారం అందించారు. అంబులెన్స్ చేరుకునే లోపే డ్రైవర్ కార్డియో పల్మమనరి రీసర్టీయేషన్(సిపిఆర్)విధానం ద్వారా అందించిన ప్రథమచికిత్సతో రక్తస్రావం తగ్గి శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులను తొలగించాడు. మెరుగైన చికిత్సకోసం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడాడు. పెట్రోకార్‌డ్రైవర్ ఇలాంటి ప్రమాదాల్లో సేవలందించడం ఇదిరెండవసారి. సమాచారం అందిన వెంటనే ఎస్ఐ సదరు విభాగాలకు చెందిన పోలీసులను అప్రమత్తం చేయడం, వారు నిమిషాల వ్యవధిలో సదరుప్రాంతానికి చేరుకుని ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తిని రక్షించడం ఇందులో ప్రధానపాత్ర పోషించిన డ్రైవర్ భగవాన్‌ను ప్రత్యేకంగా అభినందించడంతోపాటు సహకారం అందించిన బ్లూకోల్ట్స్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ లింగారెడ్డి, హోంగార్డు వేణుగోపాల్‌ను అభినందించడంతో పాటు ప్రాణాపాయస్థితిలో ఉన్నవ్యక్తిని రక్షించిన బృందాన్ని అభినందించడంతోపాటు రివార్డులను ప్రకటించారు.

పోలీసులకు ప్రథమచికిత్సలో శిక్షణ

బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాల విభాగాలకు చెందిన పోలీసులకు రోడ్డుప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రథమచికిత్స అందించే విధానాలపై పరిపూర్ణమైన శిక్షణ అందించారు. అపోలోరీచ్, మ్యాక్స్‌క్యూర్, 108వారి సహకారంతో గతసంవత్సరం రెండుం రోజుల పాటు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ విభాగం పోలీసులకు చికిత్స అందించే విధానంపై పవర్‌పాయింట్ పాయింటేషన్ ద్వారా వివరించడంతో ప్రమాదం జరిగిన సందర్భంలో క్షతగాత్రులను అంబులెన్స్‌లోకి ఎక్కించడం, ప్రథమచికిత్స అందించే విధానాన్ని ప్రత్యక్ష్యంగా ప్రదర్శించారు. ఇప్పటి వరకు రెండువిడతలుగా ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ ద్వారా పెట్రోలింగ్ వాహనాల్లో విధులను నిర్వహించే పోలీసులు ప్రథమచికిత్సలు అందించి, ఇప్పటి వరకు ఒకవెయ్యికిపైగా మందిని ప్రాణాపాయం నుండి రక్షించారు.

పెట్రోలింగ్ వాహనాల ఏర్పాటుతో రోడ్డుప్రమాదాల్లో తగ్గుతున్న మరణాలశాతం

కమిషనరేట్‌లో గత జనవరి ఒకటవ తేదిన హైవేపెట్రోలింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ పెట్రోలింగ్ వాహనాలు కరీంనగర్-హుజురాబాద్, కరీంనగర్-హైదరాబాద్, కరీంనగర్-జగిత్యాలకు వెళ్ళే రహదారులు గస్తీని నిర్వహిస్తున్నాయి. మరో 27వాహనాలు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గస్తీ నిర్వహిస్తున్నాయి. గతంలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగినట్లయితే ఆలస్యంగా సమాచారంఅందేది. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకునే సరిగా కొన్ని సందర్భాలలో జరుగరాని నష్టాలు కూడా చోటుచేసుకున్నాయి. హైవే పెట్రోలింగ్, పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగినా ఈ విభాగాల పోలీసులు సత్వరం చేరుకుని, క్షతగాత్రులకు ప్రథమచికిత్స అందించి మెరుగైన వైద్యసౌకర్యం కోసం ప్రధాన ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ప్రమాద సంఘటనలపై ఆంబులెన్స్‌లకు సమాచారం అందించినా ఆ వాహనాలు చేరుకోవడానికి ఆలస్యం జరిగినట్లయితే పెట్రోలింగ్ వాహనాల్లోనే గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలిస్తున్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాల విభాగాల పోలీసులు అందిస్తున్న సేవలను అన్నివర్గాల ప్రజలు అభినందిస్తున్నారు.

ప్రోత్సాహకంగా రివార్డులు

సంఘటనాస్థలానికి సత్వరం చేరుకుని సేవలందించడం, రోడ్డుప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రథమచికిత్స అందించి మెరుగైన వైద్యసౌకర్యం కోసం ఆసుపత్రులకు తరలించడం లాంటి చర్యలను చేపడుతున్న పోలీసులకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ప్రతినెలా రివార్డులను అందిస్తూ ప్రోత్సాహాన్నిస్తున్నారు.

గల్ఫ్‌లో చిక్కుకున్న వారి కోసం మరో 58 విమానాలు

విమానయాన శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి

న్యూఢిల్లీ,జూన్11(ఆర్ఎన్ఎ): కోవిడ్-19 విపత్కర పరిస్థితుల్లో గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకువచ్చేందుకు అదనంగా మరో 58 విమానాలను నడుపుతున్నట్టు కేంద్ర విమానయాన శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. జూన్ 30 వరకూ ఈ 58 అదనపు విమానాలు గల్ఫ్ దేశాలకు వెళ్తాయని చెప్పారు. వందే భారత్ మిషన్ మూడో దశ కింద తొలుత 107 విమానాలను నడపాలని అనుకున్నప్పటికీ ఇప్పుడు 165కి పెంచినట్టు తెలిపారు. వందేభారత్ మిషన్ ప్రారంభించినప్పటి నుంచి ఇంతవరకూ సుమారు 70,000 మందిని విదేశాల నుంచి ఇండియాకు తీసుకువచ్చారు. ఈ మిషన్ మూడో దశ జూన్ 11న ప్రారంభమై జూన్ 30 వరకూ కొనసాగుతుంది.

గోదావరి పరివాహక ప్రాంతంలో జలమార్గం

-ముందుకు కదలని ప్రతిపాదనలు

ఆదిలాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): తెలంగాణలోని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలను అనుసంధానం చేసే గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని జలరవాణా మార్గంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు గతంలో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. దీనికి కేంద్రం కూడా అంగీకరించిందని చెప్పారు. అయితే ఇపపటి వారు దానికి సంబంధించిన ప్రతిపాదన కానీ, కార్యాచరణ కానీ ఏదీ ముందుకు రాలేదు.ఆదిలాబాద్ జిల్లాలోని కౌటాల నుంచి కరీంనగర్ జిల్లా కాళేశ్వరం, ఖమ్మం జిల్లా భద్రాచలంవరకు 334 కి.మి. మేర జాతీయ రహదారి నిర్మాణం పనులు పూర్తయితే... తెలంగాణలోనే మహారహదారిగా అవతరిస్తుందని భావించారు. ఇదంతా గోదావరినది పరివాహక ప్రాంతంతో కలిసి ఉండడంతో జలరవాణా మార్గంగా మార్చాలనే విజ్ఞప్తిని కేంద్రం అంగీకరించిందని అప్పట్లలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టనున్న భద్రాచలం దిగువ భాగం నుంచి బకింగ్‌హాం కాలువద్వారా చెన్నైకి జలరవాణా పూర్తవుతుండడంతో తెలంగాణకు కూడా అవకాశం కల్పించాలని కేంద్రాన్ని కోరారు. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జాతీయ రహదారి పూర్తయితే... మహారాష్ట్ర తోనూ జలరవాణా మార్గానికి అనుకూలంగా ఉంటుందని భావించారు

గిరిజనులకు గుదిబండగా మారిన సుప్రీం ఆదేశాలు

-మన్యం బందుతో ఆకాంక్షను చాటిన గిరిజనం

విశాఖపట్టణం,జూన్11(ఆర్ఎన్ఎ): గిరిజన నివాస ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను నూరు శాతం వారికే కేటాయిస్తూ జారీ అయిన 3 నెంబర్ జీవోను ఏప్రిల్ 22వ తేదీన సుప్రీంకోర్టు రద్దు చేసినప్పటి నుండే స్థానికుల్లో ఆందోళన నెలకొంది. 2011 జనాభా లెక్కల దేశ వ్యాప్తంగా దాదాపుగా 10 కోట్ల మంది గిరిజనులున్నారు. దేశ జనాభాలో దాదాపు 8.6 శాతం వున్న వీరిలో అత్యధికులు ఇప్పటికీ అభివృద్ధికి, నాగరికతకు దూరంగా ఉన్నారు. ఈ వెనుకబాటు తనాన్ని రూపుమాపడమే లక్ష్యంగా రాజ్యాంగం వీరికి ప్రత్యేక రక్షణలను కల్పించింది. ప్రత్యేక చట్టాలను చేసే అధికారాలను ప్రభుత్వాలకు ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో గిరిజన భూములను అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు 1/70 వచ్చింది. దీనిని గిరిపుత్రులు పోరాడి సాధించుకున్నారు. ఆ స్ఫూర్తికి విరుద్ధంగా 3వ నెంబర్ జీవో కు సుప్రీంకోర్టు తీర్పు చెల్లుచీటి రాసింది. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాదు. అనేక రకాలుగా వారి జీవితాలను ప్రభావితం చేస్తుంది. ప్రాథమిక స్థాయి పాఠశాలల్లో స్థానికేతరులకు అవకాశం కల్పించడమంటే గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు సవాల్ విసరడంతో పాటు భవిష్యత్తునూ ప్రశ్నార్థకం చేయడమే కాగలదన్న ఆందోళన వారిలో నెలకొంది. ఇంత కీలకమైన ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉండాల్సింది. గిరిజనుల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తీర్పు వచ్చిన రెండుమూడు రోజుల్లోనే విస్తృత ధర్మాసనం ముందు అప్పీలు చేసి ఉండాల్సింది. అటువంటిది 70 రోజులు దాటినా ఆ దిశలో చర్యలెందుకు తీసుకోలేదు. స్వాతంత్ర్యం వచ్చిన 1947 నుండి 1986 వరకు గిరిజనేతరులే ఈ ప్రాంతాల ఉద్యోగాల్లో ఆధిపత్యం చలాయించారు. స్థానిక భాషల్లో మాట్లాడే గిరిజన ఉపాధ్యాయుల వల్లనే అనేకమంది చదువుకుంటున్నారని సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వమే 2017లో ఒక నివేదిక రూపొందించింది. జీవో నెంబర్ 3 పునరుద్ధరణతో పాటు, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా నిలబడాలి. అభివృద్ధి పేరిట నిర్మితమయ్యే ప్రాజెక్టుల్లో నిర్వాసితులయ్యేది గిరిజనులే. అడ్డగోలు మైనింగ్ అనుమతులతో ఛిద్రమౌతున్నది వారి బతుకులే. ఇప్పుడీ జీవో నెం.3 రద్దుతో వారి ముందున్న కొద్దిపాటి అవకాశాలనూ కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు స్పందిస్తేనే వారికి న్యాయం జరుగుతుంది. గిరిజన ప్రాంత ఉద్యోగ నియామకాల్లో వంద శాతం అవకాశాలను గిరిజనులకే కల్పించే 3వ నెంబర్ జీవోను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన మన్యం బంద్ గిరిజనలు ఆందోళనలకు అద్దం పట్టింది.హక్కుల సాధనే లక్ష్యంగా బంద్ నిర్వహించి తీరాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, జీవో 3 సాధన కమిటీ ఇచ్చిన పిలుపునకు అడవిబిడ్డలు సంపూర్ణంగా స్పందించి తమ ఆకాంక్షను చాటారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు

నిజామాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ చైర్మర్ దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభమయ్యే హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వాటర్ ట్యాంకులు, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్, కార్యదర్శి, పంచాయతీ సిబ్బందికి సూచించారు. మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, పట్టణంలో సోడియం హైపోక్లోరైట్ ద్రావణం పిచికారీ చేయించాలని మున్సిపల్ కమిషనర్ గంగాధర్‌కు సూచించారు. పట్టణంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లోని వీధుల్లో పారిశుద్ధ్య పనులను, డంపింగ్ యార్డు, కంపోస్టు షెడ్డు, హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో పట్టణ ప్రగతి పనులు చురుగ్గా కొనసాగాయన్నారు.

హరితహారం లక్ష్యాలను గుర్తించాలి

కరీంనగర్,జూన్11(నేటినిజం ప్రతినిధి): హరితహారంలో మొక్కలు నాటేందుకు శాఖల వారీగా ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలన్నారు. ఇసుక బుకింగ్, డెలివరీలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు అధిగమించా లన్నారు. వైద్యులు, సిబ్బంది, ఏఎన్ఎం, ఏఎన్‌హెచ్ఏ కార్యకర్తలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని శశాంక సూచించారు. రానున్నరోజుల్లో కోవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉందన్నారు. పాజిటివ్ కేసులకు కరీంనగర్‌లో చికిత్స అందించడానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాకు మంజూరైన 6,494 డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత గల రుణగ్రహీతలందరికీ ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ప్యాకేజీ కింద రుణాలు పొడిగించినట్లు తెలిపారు.

పల్లెప్రగతిని నిరంతరంగా కొనసాగించాలి

పెద్దపల్లి,జూన్11(ఆర్ఎన్ఎ): పల్లె ప్రగతి కార్యక్రమ స్ఫూర్తిని ప్రజలు నిరంతరం కొనసాగించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సూచించారు. హరితహారంలో భాగంగా గ్రామాల్లో విరివిగా మొక్కలను పెంచడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామంలో నర్సరీని సందర్శించి మొక్క ల పెంపకంపై వివరాలు తెలుసుకున్నారు.వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. లాక్‌డౌన్ స డలింపులతో కరోనా ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అందరూ సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ

ముందుచూపుతో వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా నిర్వహిస్తున్న ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా పారిశుధ్యం మెరుగుపడడంతో పాటు నగరంలోని 18 ప్రధాన కాలువల్లో పూడిక తొలగించామన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా అదనంగా సిబ్బంది, వాహనాలు అద్దె ప్రాతిపదికన సమకూర్చుకొని శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు.

పట్టణంలో పారిశుధ్యానికి ప్రాధాన్యం: చైర్మన్

ఆదిలాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలో పారిశుద్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. పట్టణ ప్రగతిలో ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అన్ని వార్డుల్లో ఇప్పటికే 8 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి ఆదివారం 10 గంటలకు 10 నిమిషాల కార్యక్రమం క్రమం తప్పకుండా చేపడుతున్నామన్నారు. పరిసరాల పరిశ్రుభత పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్లు చెప్పారు. వాసకాలంలో పట్టణంలో దోమల నివారణ కోసం ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గతేడాది జిల్లా వ్యాప్తంగా 427 డెంగీ కేసులు నమోదవగా, అందులో 311 పట్టణంలోనే ఉన్నాయని తెలిపారు. ఆ కేసుల వివరాల ప్రకారం 15 వార్డుల్లో ఐరిస్క్ ఏరియాలు గుర్తించామని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే తో పాటు ఆదివారం పది గంటలకు పది నిమిషాల కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. వారంలో రెండు రోజులు అన్ని వార్డుల్లో దోమల నివారణ మందు పిచికారీ చేస్తామని చెప్పారు. దోమకాటు వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి

-కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే సీతక్క

మహబూబాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములను టీఆర్ఎస్ గుంజుకుంటుందని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. పోడ భూముల సమస్యను పరిష్కరించ డంలో సిఎం కెసిఆర్ ఇంతవరకు హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. ఈ సమస్యను తక్షణం పరిస్కరించాలంటూ జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదు కానీ పేదలు నివాసాలు ఏర్పర్చుకున్న ఉన్న భూములను గుంజుకుంటుందని విమర్శించారు. 1940, 1960సంవత్సరాల మ్యాప్‌లతో అటవీశాఖ అధికారులు పోడు భూములలో ట్రెంచ్‌లు కొడుతున్నారని మండిపడ్డారు. ఏ భూమిలో ఏ పంట పండుతుందో పండించే రైతుకు తెలుసు కానీ ప్రభుత్వానికి ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. పంటల మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం ముందే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గిరిజనులైన ఎంపీ, మంత్రి పోడు భూములకు పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యే సీతక్క పట్టుబట్టారు.

అగమ్యగోచరంగా ముంబై వలస కార్మిక జీవితాలు

మళ్లీ వెళ్లినా ఉపాధి దక్కుతుందా అన్న అనుమానాలు

నిజామాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): ముంబై నుంచి కరోనా భయంతో అష్టకష్టాలు పడి సొంతూళ్లకు అనేక వసల కుటుంబాలు ఉపాధి తిరిగి కొనసాగేదెప్పుడో అన్న ఆందోళనలో ఉన్నాయి. మూడు నెలలుగా ఉపాధికి దూరంగా ఉంటున్న వీరు భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. మూడు నెలలుగా వీరి అద్దె చెల్లించాల్సి ఉండడం, విద్యుత్ బిల్లులు తడిసిమోపెడవడంతో నోటీసులు కూడా జారీ అయ్యాయి. మూడు నెలలపాటు అద్దె చెల్లించని పక్షంలో మీటరు తొలగింపు, ఇల్లు ఖాళీ చేయించే పరిస్థితులు ఉండడంతో కొంతమంది ఆన్‌లైన్‌లో అప్పులు చేసి బిల్లులు చెల్లించారు. మరికొంత మంది చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారు. మీటరు తొలగిస్తే తిరిగి మీటరు తీసుకోవాలంటే దాదాపు రూ.20వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుందన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలా జరిగితే ఉపాధికి శాశ్వతంగా దూరం కావాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ సమయంలో తమను ఎవరు ఆదుకుంటారన్న ఆవేదన చెందుతున్నారు. అసలే మూడు నెలలుగా ఉపాధికి దూరమై ఉన్నామని, ఈ క్లిష్ట పరిస్థితుల నుంచి తమను గట్టెక్కించాలని కోరుతున్నారు. ముంబైలో ఉపాధి కోసం వెళ్లి స్థిరపడ్డ ప్రతి కుటుంబానిది ఇదే పరిస్థితి. ఇకపోతే అక్కడి నుంచి వచ్చిన వారిలో కొందరికి పాజిటివ్ రావడంతో ఆందోళన చెందుతున్నారు. తిరిగి ముంబై వెళ్లినా రానిస్తారా అన్న ఆందోళన కూడా వెన్నాడుతోంది. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వారి బతుకులను ఛిద్రం చేసింది. బతికుంటే బలుసాకైనా తినొచ్చని ఏండ్ల తరబడి చేస్తున్న వృత్తిని వదిలి స్వగ్రామాలకు చేరుకున్నారు. నాలుగు నెలలుగా ఉపాధికి దూరమై ఇబ్బందులు పడుతున్న కుటుంబాల పరిస్థితి మళ్లీ మెరుగయ్యేనా అనేది ప్రశ్నార్థకంగానే మారింది. ఇందులో అనేక వృత్తుల వారు ఉన్నారు. మూడు దశాబ్దాలకుపైగా ముంబైలో బట్టలుతుకుతూ జీవనం కొనసాగిస్తున్న రజక కుటుంబాలు ఉపాధికి దూరమయ్యాయి. కరోనా నేపథ్యంలో ప్రభుత్వాలు లాక్‌డౌన్ విధించడంతో ముంబైలోనే దాదాపు 40 రోజులపాటు ఇంటికే పరిమితమయ్యారు. ఉపాధి లేక ఇంటి అద్దె భారంగా మారడమే కాక, తినడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పరిస్థితులు చక్కబడతాయేమోనని ఎదురుచూపులు, తిండికి కష్టమైన తిరిగి ఉపాధి కొనసాగితే బతుకు సాఫీగా సాగుతుందన్న ఆశతో లాక్‌డౌన్‌లో ఇంటికే పరిమితమై ఇబ్బందుల మధ్య గడిపారు. రోజురోజుకూ ముంబైలో కరోనా విలయతాండవం చేస్తుండడంతో అక్కడ ఉన్నవారందరికీ ప్రాణభయం ఏర్పడింది. దీంతో అక్కడ ఉండలేక వందలాది కుటుంబాలు ఇంటిబాట పట్టాయి.మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారం అందించారు. వీరికి నిత్యావసర సరుకులు అందే ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సొంత గ్రామానికి చేరుకోవడానికి ముంబై కమిషనర్ నుంచి అనుమతి పత్రం ఇప్పించే ఏర్పాటు చేశారు. ముంబైలో కరోనా ప్రబలుతున్న తీరుతో ఖర్చుకు వెనుకాడకుండా ఇంటికి చేరుకున్నారు. ఇంటికి చేరుకున్న తరువాత ఇక్కడ కూడా 20 రోజులుపాటు క్వారంటైన్‌లోనే ఉన్నారు. ఇన్ని కష్టాలు భరిస్తూ ఉన్న వలసకూలీలు ఇప్పుడు తమ భవిష్యత్ అగమ్య గోచరంగా మారిందని వాపోతున్నారు.

వలస కార్మికులను ఆదుకోని సంస్థలు

ముందే ముప్పు గుర్తించిన యాజామన్యాలు వారు మళ్లీ కావాలనుకుంటే వస్తారా?

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి చెందుతూ ఉండటం వలన మన దేశంలో లాక్‌డౌన్ ప్రకటించాక బాగా నష్టపోయింది వసల కార్మికులే. తిరిగి వారిని రప్పించేందుకు ఇప్పుడుకొందరు నానా తంటాలు పడుతున్నారు. ఎక్కడి సంస్థలక్కడే మూతబడి పోవడంతో పెద్ద పెద్ద ప్రాజెక్ట్ పనులు ఆగిపోయినాయి. ఎవరూ ఎక్కడికీ కదలటానికి వీలు లేకుండా పోయింది. కానీ ఆయా సంస్థలలో, ప్రాజెక్ట్ పనులలో నిత్యం పని చేస్తున్న కూలీలు వందల...వేల మంది నిరాశ్రయులు, నిరాధారులు అయినారు. వారి గురించి పట్టించుకోకుండా, కనీసం వారి స్థితిగతులు గురించి ఆలోచించకపోవటం వల్ల తీవ్ర నస్టాలను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత ఆయా సంస్థలు, ప్రాజెక్టుల యాజమాన్యాల బాధ్యతా రాహిత్యం, అమాన వీయత అనాలి. వలస కార్మికులతో పనిచేయించుకున్న ఆయా సంస్థలు ఆయా ప్రదేశాలలోనే సాధారణ పరిస్థితులు నెలకొనేంత వరకు ఆశ్రయం, ఆహారం, ఆరోగ్యం...వంటి అత్యవసర సదుపాయాలు కలుగజేసి ఉంటే దేశంలో ఇప్పుడు ఈ పరిస్తితి ఉత్పతన్నం అయ్యేద ఇకాదని కార్మిక సంఘాల నేతలు అన్నారు. ఇన్నాళ్లూ వారితో పనిచేయించుకుని లాక్‌డౌన్‌తో వారిని గాలికి వదిలేయడం వల్లనే దేశంలో సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. చర్యలు తీసుకుని ఉంటే వలస కార్మికులందరూ జీవన్మరణ పరిస్థితులలో వేల మైళ్ళు నడిచి వారి ప్రాంతాలకు పయనమయ్యేవారు కాదు. భయంకర కష్టనష్టాలను ఎదుర్కొనేవారు కాదు. నిబంధనల కంచెలను దాటేందుకు ప్రయత్నించేవారు కాదు. ఆలస్యంగా మేలుకున్న ప్రభుత్వాలు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించిన వారు సొంతూళ్లకు పయనమయ్యారు. సోనూ సూద్ వంటి హీరోలు...తగిన ఏర్పాట్లు చేసి వారందరినీ వారివారి ప్రాంతాలకు తరలించారు. తిరిగి సాధారణ పరిస్థితులు ఏర్పడి, ఆయా కర్మాగారాలు, ప్రాజెక్ట్ నిర్మాణాల పనులు ప్రారంభించాలంటే... వారికి కావలసిన నైపుణ్య, నైపుణ్య రహిత కార్మికులు ఎక్కడ నుంచి వస్తారన్నది ఆలోచన చేయలేదు. పనులు ఎలా ప్రారంభిస్తారు? ఎలా కొనసాగిస్తారు? ఎవరైనా ఆలోచించారా? అప్పుడు మరలా కొత్త సమస్యలను కొని తెచ్చుకొని ప్రజలను హింసిస్తారా అన్నది చూడాలి.

జడ్ పి నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్ రావు.

సంగారెడ్డి జూన్ 10 (నేటినిజం ప్రతినిధి) : బుధవారం సంగారెడ్డి లోని జెడ్ పి నూతన భవనానికి మంత్రి హరీష్ రావు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ మంజు శ్రీ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ జెడ్ పి టి సి లు , ఎంపీపీలు సమావేశాలకు విధిగా హాజరు కావాలన్నారు. సమావేశంలో జరిగిన విషయాలను అర్థం చేసుకుని దానిని మండల ప్రజలకుతెలియజేయాలన్నారు. సమావేశాలకు హాజరు అవడంతో విషయపరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ప్రతినిధులు పదవికి వన్నె తెచ్చే విధంగా, ప్రజలకు జవాబుదారీగాఉండాలన్నారు. వృత్తి ధర్మాన్ని, అధికారాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించు కోవాలని తెలిపారు.

సమావేశంలో వ్యవసాయ శాఖ కు సంబంధించి చర్చకు రాగా వ్యవసాయ శాఖ అధికారి నర్సింగరావు జిల్లాలో సాగవుతున్న విస్తీర్ణం ప్రస్తుతం ప్రాధాన్యత పంటల సాగు విధానంలో 42,500 ఎకరాలలో వరి, 75 వేల ఎకరాల్లో కంది , 3.62 లక్షల ఎకరాల్లో పత్తి పంట వేయడానికి నిర్ణయించుకొన్నామని తెలిపారు. వర్షాకాలంలో మొక్కజొన్న సాగు చేయడం లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్, జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్యరావు లు మాట్లాడుతూ ఎక్కడ సోయాబీన్ సాగుకు డిమాండ్ ఉందో అక్కడ సోయాబీన్ విత్తనాలు తేప్పించాలని కోరారు.

వానాకాలం విత్తనం పడకముందే జిల్లాకు అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించాలని, ఎరువులకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. గ్రామాలకే ఎరువుల లారీ తీసుకెళ్లాలని, ముందురోజే టాంటాం ద్వారా రైతులకు తెలియజేయాలని, ఎరువులు రెడీగా ఉన్నాయని, ముందుగా తీసుకెళ్లాలని రైతులకు చెప్పాలనిప్రజాప్రతినిధులకు మంత్రి చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డీల ర్స్, రైతు ఆగ్రో కేంద్రాల ద్వారా ఎరువులను అందిస్తున్నామని, అవసరమైతే ఐ కె పి స్వయం సహాయక సంఘాల ద్వారా ఎరువులు గ్రామాలకు సరఫరా చేయాలని మంత్రి సూచించారు.

ఫోన్ చేస్తే 48 గంటల్లోగా సంబంధిత గ్రామానికి ఎరువుల లోడ్ పంపిస్తామని డి సి ఎం ఎస్ చైర్మన్ శివకుమార్ మంత్రికి తెలిపారు.

రైతులు మండల కేంద్రంకు వెళ్లకుండా సకాలంలో వారి గ్రామాల్లోనే ఎరువులు అందిస్తే రైతులకు సహాయం చేసిన వారం అవుతామని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా వచ్చే రెండు వారాల్లో పూర్తిస్థాయిలో ఎరువులను మండల కేంద్రాలకు, గ్రామాలకు చేర్చాలని దీనిపై డి సి ఎం ఎస్ చైర్మన్ ,అదనపు కలెక్టర్ వీరారెడ్డి ,వ్యవసాయ అధికారులు చొరవ చూపాలని మంత్రి సూచించారు.

ఏరైతు కూడా ఈ సారి రైతుబంధు రాకుండా ఉండ రాదని మంత్రి తెలిపారు. కొత్తగా పాస్ బుక్స్ వచ్చిన వారందరి ఆధార్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ ను ఎన్రోల్ చేయించాలని, ఏ ఈ ఓల వద్ద వెరిఫికేషన్ పెండింగ్లో ఉన్నవి, పెండింగ్ లో ఉన్న పాత పాస్ పుస్తకాల వివరాలు సేకరించి ఈ నెల 13లోగా అందజేయాలని మంత్రి జిల్లా వ్యవసాయ అధికారికి ఆదేశించారు.

రుణమాఫీ కి సంబంధించి తొందరగా వెరిఫికేషన్ చేసి పంపాలని ఏ ఒక్క రైతు మిగలడానికి వీల్లేదని మంత్రి తెలిపారు. వచ్చే వారం నుండి లక్ష రూపాయల లోపు వారి వివరాలు అందించాలన్నారు. నాలుగు విడతలుగా వారి అకౌంట్ లలో రుణమాఫీ డబ్బులు జమ అవుతుందన్నారు. జిల్లాలో 116 క్లస్టర్లలో రైతు వేదికలు త్వరితగతిన నిర్మించడానికి చర్యలు చేపట్టాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సూచించారు. యాసంగి వరకు జిల్లాలో అన్ని రైతు వేదికల నిర్మాణాలు పూర్తి కావాలని, అందుకు ప్రజా ప్రతినిధులు ,జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని మంత్రి కోరారు.

ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రతి సంవత్సరం సుమారు 70 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో పచ్చిరొట్ట సాగు పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎరువుల వాడకం తగ్గించాలన్నారు.

జిల్లాలో ఉపాధి హామీ లో చాలా బాగా పనులు జరిగాయని, రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో నిలిచి నందుకు మంత్రి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులను అభినందించారు.

ఈజీఎస్ లో గొర్రెలు ,బర్రెలు షెడ్లు నిర్మించుకోవడానికి, డ్రై ఇంగ్ ప్లాట్ఫామ్స్ , కోళ్ల షెడ్స్ కట్టుకోవడానికి, కంపోస్టు పిట్ నకు, కూరగాయల పందిరి సాగుకు అవకాశం ఉన్నందున రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

100% డంప్ యార్డులు పూర్తి కావాలని, పూర్తయిన వాటిని వినియోగంలోకి తీసుకువచ్చి కంపోస్టు తయారీ చేయాలని మంత్రి ప్రజాప్రతినిధులకు సూచించారు. పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు ప్రతి గ్రామంలో కనీసం అర ఎకరం స్థలాన్ని గుర్తించాలని కోరారు.

అన్ని చెరువుల్లో, పంట కాలువల్లో యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు చేపట్టాలని, హరితహారానికి గ్రామం వారిగా లక్ష్యాలను నిర్దేశించి గుంతలు తీఇంచాలని సూచించారు.ఈజీఎస్ లో మంజూరు ఇచ్చిన 120 గ్రామ పంచాయతీ భవనాలు పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు కట్టుకునే విధంగా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు.

అందోల్ శాసనసభ్యులు క్రాంతి కిరణ్ మాట్లాడుతూ ఈజీఎన్ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని మంత్రిని కోరారు.

ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో జరిగే చర్చలు ఫలప్రదంగా జరగాలన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి మాట్లాడుతూ అర్థవంతమైన చర్చలు జరిపి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలన్నారు. జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో ఉండేలా అందరూ కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రజోపకరమైన చర్చలు, పనులు జరగాలని ఆశించారు.జడ్పీ నూతన భవన ప్రారంభోత్సవానికి ముందు పాత జడ్పీ భవనంలోకి మారిన ఆర్డీవో కార్యాలయాన్ని మంత్రి ప్రారంభిం చారు.ఈ సమావేశంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి , నారాయణఖేడ్ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్లు

రాజార్షి షా , వీరారెడ్డి, డీ సి సి బి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరి రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జెడ్ పి టి సి లు, ఎంపీపీ లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పర్ డ్రాప్ మోర్ క్రాప్" కింద రాష్ట్రాలకు రూ.4 వేల కోట్లు

కొన్ని రాష్ట్రాలకు కొనసాగుతున్న నిధుల విడుదల ప్రక్రియ

నాబార్డుతో కలిసి రూ.5 వేల కోట్ల కార్పస్ ఫండ్ సృష్టించిన కేంద్రం

సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థను ప్రోత్సహించడం లక్ష్యం

గత ఐదేళ్లలో సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థలోకి 46.96 లక్షల హెక్టార్లు

హైదరాబాద్, జూన్ 11:"ప్రధానమంత్రి కృషి సించయీ యోజన" కింద, "పర్ డ్రాప్ మోర్ క్రాప్" కార్యక్రమాన్ని కేంద్ర వ్యవసాయ సహకారం, రైతుల సంక్షేమ విభాగం అమలు చేస్తోంది. బిందు సేద్యం, స్ప్రింక్లర్ల వంటి పద్ధతులతో సూక్ష్మ నీటిపారుదల ద్వారా.. క్షేత్రస్థాయిలో నీటి సమర్థ వినియోగం జరిగేలా చూడడంపై పీఎంకేఎస్‌వై-పీడీఎంసీ దృష్టి పెట్టింది. బిందు సేద్యం ద్వారా నీటి పొదుపే కాక, ఎరువులు, కూలీలు, ఇతర పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి.ఈ ఆర్థిక సంవత్సరంలో 4 వేల కోట్ల రూపాయలను రాష్ట్రాలకు కేటాయించారు. ఈ పథకం కిందకు వచ్చే లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. కొన్ని రాష్ట్రాలకు నిధుల విడుదల ప్రక్రియ ఇప్పటికే జరుగుతోంది. సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థ కోసం, నాబార్డుతో కలిసి 5 వేల కోట్ల రూపాయల కార్పస్ ఫండ్‌ను కేంద్రం సృష్టించింది. ప్రత్యేక, ఆవిష్కార ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా సూక్ష్మ సేద్యాన్ని మరింత విస్తరించడంలో వనరుల సమీకరణకు రాష్ట్రాలకు వీలు కల్పించడం ఈ నిధి లక్ష్యం. రైతులు సూక్ష్మ సేద్య వ్యవస్థలను నెలకొల్పేలా చేసి సూక్ష్మ సేద్య వ్యవస్థను ప్రోత్సహించడం కూడా మరొక లక్ష్యం. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.616.14 కోట్లు, తమిళనాడుకు 478.79 కోట్ల రూపాయలను నాబార్డు ద్వారా కే

నేటి బాలలే రేపటి ప్రగతి దివ్వెలు

(12 జూన్ ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినం సందర్భంగా)

నేటి బాలలే రేపటి దేశ దివ్వెలు. కన్న పేగు పంచుకున్న పిల్లలే తల్లితండ్రుల ఆశలు. లేత మనసున్న బాలలు బంగారు కలలుగనే ఆశాదీపాలు. ఆకలి, పేదరికంలో అన్నీ మరిచిన అమ్మానాన్నలు కన్న బిడ్డలను సహితం ఆదాయ మార్గాలుగా మార్చుతున్నారు. పైకం కోసం పసికూనలకు ఏ పనైనా ఫరవాలేదు. బాలలు కార్మికులుగా కుటుంబ బాధ్యతలు నెత్తినేసుకొని, తమ భవితను కాలరాసుకుంటారు. బడికి దూరంగా, అపాయకర పనులకు దగ్గరగా బాలకార్మికులుగా అవతరిస్తారు. ఈ అభాగ్య బాలకార్మికులే జాతి అనారోగ్య హేతువులు. విశ్వవ్యాప్తమైన బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు అనాదిగా జరుగుతూనే ఉన్నాయి. ఈ పోరాటంలో భాగంగా అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐయల్ఓ) నేతృత్వంలో ప్రపంచవ్యాప్తంగా 12 జూన్ రోజున 'ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినాన్ని' జరుపుకోవడం 2002 నుండి ఆనవాయితీగా వస్తున్నది. "బాలకార్మికలపై కోవిడ్-19 సంక్షోభ ప్రభావం" అనే అంశాన్ని నినాదంగా ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినం-2020ని వర్చువల్ మీడియాల ద్వారా నిర్వహించుటకు భారీ ఏర్పాట్లను చేశారు. ఐయల్ఓలోని 187 సభ్యదేశాలలో బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడానికి పటిష్ట ప్రణాళికలు తీసుకుంటున్నాయి. ఐయల్ఓ గణాంకాల ప్రకారం వందల మిలియన్ల బాలలు కార్మికులను నిర్బంధంతో పనిచేయిస్తూ విద్య, ఆరోగ్యం, స్వేచ్ఛా సంతోషాలకు దూరం చేస్తూ, శారీరక మానసిక ఎదుగుదల లేకుండా తమ జీవితాలను బుగ్గిపాలు చేయడం జరుగుతోంది.

అభివృద్ధి చెందుతున్న పేదదేశాలలో కార్మికులుగా, బానిసలుగా, వెట్టిచాకిరి చేసే వారుగా అధిక సంఖ్యలో బాలలు నమోదు కావడం జరుగుతోంది. 2000 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా 246 మిలియన్లు (5-17 వయస్సు ఉన్న వారు) ఉన్న బాలకార్మికులు 2016 నాటికి తగ్గుతూ 152 మిలియన్లకు (88 మిలియన్ల హాలుకు, 64 మిలియన్ల బాలికలు) చేరడం జరిగింది. వీరిలో 73 మిలియన్ల బాలలు అత్యంత అపాయకరమైన, ప్రమాదకరమైన పనులలో వినియోగించబడుతున్నారు. బాలకార్మికుల్లో 5-11 వయస్సు వారు 48 శాతం, 12-14 వయస్సు వారు 28 శాతం మరియు 15-17 వయస్సు వారు 24 శాతం నమోదైనారు. ఈ పసి హృదయాలలో 71 శాతం వ్యవసాయ అనుబంధ (మత్స్య, అటవీ, పశుపోషణ, ఆక్వాకల్చర్ మె?దలగు) కూలీలుగా, 17 శాతం సేవారంగంలో మరియు 12 శాతం పారిశ్రామిక-మైనింగ్ రంగాలలో తమ బాల్యాన్ని కోల్పోతున్నారు. ఆఫ్రికా ప్రాంతంలో అత్యధికంగా 72 మిలియన్లు, ఆసియా-పసిపిక్‌లో 62 మిలియన్ల బాలకార్మికులు పనిచేయడం జరుగుతోంది. అమెరికాలో 5 శాతం(11 మిలియన్లు), యూరప్‌లో 4 శాతం (6 మిలియన్లు), అరబ్ దేశాలలో 3 శాతం (ఒక మిలియన్) బాలకార్మికులు ఉన్నారు. పేద దేశాలైన సొమాలియా, సూడాన్, అఫ్ఘానిస్తాన్, పాకిస్థాన్, జంబాబ్వే, యెమెన్‌లు బాలకార్మికుల సంఖ్యలో ముందున్నారు.

భారతదేశంలో 7-17 మధ్య వయస్సు ఉన్న వారు 12.9 మిలియన్లు బాలకార్మికులుగా దుర్భర పరిస్థితులను గడుపుతున్నారు. పేదరికం, నిరుద్యోగత మరియు నిరక్షరాస్యతల కారణంగా మిలియన్ల బాలబాలికలు రోజుకు 16 గంటల వరకు బానిసత్వంలో మగ్గుతున్నారు. పేదరికం అనుభవించే వారిలో తాత్కాలిక ప్రోజనాలే కనిపిస్తాయి. నేటి బుక్కెడ బువ్వకు గుర్చి మాత్రమే వారి తపన. రేపటి భవితను గూర్చి ఆలోచనలకు ఆస్కారం ఉండదు. 15-17 వయస్సున్న బాలకార్మికులలో 20 శాతం అతి ప్రమాదకరమైన మాదకద్రవ్యాల అక్రమ రవాణ, వ్యభిచారం, శృంగార చిత్రాలు, యుద్ధరంగాలు, బానాసంచా తయారీ, పరిశ్రమలు, ఇటుకల తయారీ, వస్త్ర పరిశ్రమ, క్వారీలు, రోడ్ల వెంట సిగరెట్ బీడీల తయారీ-అమ్మకాలు, పలు ఇతర అక్రమ కార్యకలాపాలలో మన శ్రమను, బాల్యాన్ని చవకగా అమ్ముకోవడం విచారకరం. ప్రతి పది మంది బాలలలో ఏడుగురు వ్యవసాయ అనుబంధ రంగాలలోనే మగ్గిపోతున్నారు. భారతదేశంలో 1.2 మిలియన్ల బాలలు వ్యభిచార వృత్తిలో నరకం అనుభవించడం అత్యంత బాధాకరం. బాలకార్మిక వ్యవస్థ కారణంగా తొందరగా వయసు మీద పడడం, నేరస్థులుగా మారడం, పోషకాహారలోపం, మానసిక క్షీణత, మాదకద్రవ్యాలకు బానిసలు కావడం, సంఘ విద్రోహులుగా మారడం, అసాంఘీక కార్యకలాపాలలో భాగస్వాములు కావడం లాంటివి దేశాన్ని పట్టి పీడుస్తాయి.

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడానికి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, బాలలను పనిలో వినియోగించే వారిని నిరోధించడం, ప్రమాదకర పనులను గుర్తించి పిల్లలను దూరంగా ఉంచడం, ఉచిత విద్య హక్కును కల్పించడం, కుటుంబాలకు కనీస పని దినాలను కల్పించడం, ఉద్యోగుల వయస్సును పరిశీలించడం, బాలల హక్కులను కాపాడుతూ అతిక్రమించిన వారిని కఠినంగా దండించడం మె?దలగు చర్యలను చేపట్టాలి. ఈ విషయంలో ప్రభుత్వ, స్థానిక, స్వచ్ఛంధ, పౌర, అంతర్జాతీయ సమాజం సమన్వయంతో బాలకార్మిక విష సంస్కృతికి మంగళం పాడాల్సి ఉంది. ప్రతియేడు 12 జూన్ రోజున విశ్వవ్యాప్తంగా బాలకార్మిక దురాచారానికి వ్యతిరేకంగా విశేష కార్యక్రమాలను చేపట్టడం అనివార్యంగా జరగాలి. దేశ ప్రతిష్టకు భంగం కలిగించే అంశాలలో బాలకార్మిక వ్యవస్థ ఒక ముఖ్యమైన రంగంగా పరిగణించాలి. భావిభారత పౌరులను మె?గ్గ దశలోనే తుంచరాదు. లేత మనసులు సంతోష వాతావరణంలో ఎదిగితే, వారి సేవల ద్వారా జాతి అభివృద్ధి సాధ్యపడుతుంది. పాల బుగ్గల చిన్నోళ్ళను మురుపెంగా పెంచుకొనుట మనందరి కనీస బాధ్యత. బాలల బంగారు కలలు సాకారమయ్యేలా పెద్దలు దీవెనలను అందిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కరీంనగర్‌ను పచ్చగా తీర్చిదిద్దాలి

కాంక్రీట్ జంగిల్‌ను హరితసిటీగా మార్చాలి
హరితహారం సమీక్షలో మంత్రి గంగుల

కరీంనగర్,జూన్11(నేటినిజం ప్రతినిధి): కాంక్రీట్ జంగల్‌గా ఉన్న కరీంనగర్ నగరాన్ని హరితవనంగా మార్చాల్సి ఉందని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పెద్ద ఎత్తున పట్టణంలో మొక్కలు నాటి పట్టణ రూపురేఖలు మార్చాలన్నారు. హరితహారం కార్యక్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే జిల్లాలో హరితహారం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. హరితహారంపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి గంగుల సమీక్ష నిర్వహించారు. హరితహారానికి నిధుల కొరత లేదన్నారు. అవసరమైతే పట్టణ ప్రగతి నిధులతో పాటు ఎల్ఆర్ఎస్, డీఎంఎఫ్టీ నిధులను ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 43 లక్షల మొక్కలు నాటాల్సి ఉందన్నారు. నాటిన మొక్కల్లో 85శాతం బ్రతికే విధంగా అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రణాళికలు రూపొందించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లా సరి హద్దుల నుంచి జిల్లా కేంద్రం వరకు ఆర్అండ్ బీ రోడ్లకు ఇరువైపులా 3 వరుసలు చెట్లు నాటి, వాటిని సంరక్షించాలన్నారు. గతంలో మాదిరిగా మొక్కుబడిగా చేయకూడదన్నారు. నాటిన ప్రతి మొక్క బ్రతకాలన్నారు. జిల్లాలో ఎస్సారెస్పీ, ప్రభుత్వ స్థలాలను గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని చెప్పారు. సాధ్యమైనంత వరకు ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలు నాటే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మేయర్ సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జేసీ శ్యామ్ ప్రసాద్ లాల్, కమిషనర్ క్రాంతి, డీఎఫ్ వో ఆశ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర సహకారాన్ని దుర్వినియోగం చేస్తున్న కెసిఆర్

కేంద్ర నిధులను దారిమళ్లిస్తున్న ప్రభుత్వం
ఆత్మనిర్భర్ భారత్ కార్యాక్రమంలో బండి సంజయ్ ఆరోపణ
పోతిరెడ్డిపాడుతో పాలమూరు ఎండుతుందన్న మాజీ ఎంపి జితేందర్ రెడ్డి

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని బిజెపి అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. కేంద్రం ఇస్తున్న నిధులను సీఎం కేసీఆర్ దారి మళ్లిస్తున్నారని సంజయ్ విమర్శించారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు సీఎం కేసీఆర్ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. ముషీరాబాద్ నియోజక వర్గంలో ఆత్మనిర్భర్ భారత్ కార్యాక్రమాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మణ్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. మోదీ ఏడాది పాలనలో తీసుకున్న నిర్ణయాలను ఇంటింటికీ వెళ్ళి వివరిస్తామన్నారు. కరోనా నేపథ్యంలో ఆర్భాటాలకు పోకుండా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. దేశవ్యాప్తంగా 10కోట్ల కుటుంబాలను..

తెలంగాణలో 30లక్షల కుటుంబాలను కలవాలని జాతీయ నాయకత్వం ఆదేశించిందని సంజయ్ తెలిపారు. మోదీ ఏడాది పాలనలో ఆర్టికల్ 370రద్దు, సీఏఏ లాంటి సాహసోపేతమైన చట్టాలను తీసుకొచ్చారని కొనియాడారు. మోదీ చొరవతోనే దేశంలో కరోనాను కట్టడి చేయగల్గుతున్నామన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు దేశంలో విధ్వంసం జరగాలని కోరుకుంటున్నారని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. కరోనా టెస్టులను చేయటంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైంద న్నారు. కరోనాతో చనిపోయిన వ్యక్తి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయకపోవటం బాధాకరమన్నారు. డాక్టర్లు, పోలీసులు, మీడియా ప్రతినిధులకు రక్షణ కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందని బండి సంజయ్ విమర్శించారు. ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనాను ఎదుర్కొనేందుకు ప్రజలందరిలో మనో ధైర్యాన్ని నింపి వారిని ఏకతాటిపైకి తెచ్చి... కరోనాను అరికట్టడంలో దేశ ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాలే కారణమని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో కేంద్రం పంపిన నిధులను కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మొదట రాష్ట్ర ప్రభుత్వం ఖాతాలలో జమ చేశారని...వాటిని ముఖ్యమంత్రి కేసీఆర్ తమ నిధులుగా చెప్పుకున్నారని ఆరోపించారు. ఇది గ్రహించిన కేంద్రం నిరుపేదలకు, లబ్ధి దారులకు నేరుగా వారి అకౌంట్లో డబ్బులు వేసిందని తెలిపారు. వలస కార్మికులను కేంద్రం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. లాక్‌డౌన్ సమయంలో ప్రజల కోసం పని చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అని జితేందర్‌రెడ్డి చెప్పుకొచ్చారు. పోతిరెడ్డిపాడు పాడు నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం స్టాండ్ మారదన్నారు. ఆ ప్రాజెక్ట్ నిర్మాణం పనులు ఆపమని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు కడితే నష్ట పోయేది పాలమూరు రంగారెడ్డి జిల్లాలని.. ఆ ప్రాజెక్టు చేపడితే హైదరాబాద్‌కు తాగు నీటి కొరత ఏర్పడుతుందన్నారు. ప్రాజెక్టుల పేరు చెప్పి మంత్రి పదవులు అనుభవిస్తున్న నాయకులు వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తి చేసి నిరూపించాలి, లేదంటే ప్రజలు క్షమించరని జితేందర్‌రెడ్డి హెచ్చరించారు.

ఫిర్యాదుదారుల ఫీడ్‌బ్యాక్ డే

430 మంది ఫిర్యాదుదారులకు కేసుల పురోగతిని వివరించిన పోలీసు అధికారులు

కరీంనగర్,జూన్ 11(నేటినిజం ప్రతినిధి):కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా బుధవారం నాడు రాత్రి వరకు ఫిర్యాదుదారుల ఫీడ్‌బ్యాక్ డేను నిర్వహించడం జరిగింది. వివిధ పోలీస్‌స్టేషన్‌లో కేసుల పురోగతిని ఫిర్యాదుదారులకు వివరించడం జరిగింది. వివిధ పోలీస్‌స్టేషన్‌లలో నమోదైన కేసులు, దర్యాప్తు ఏ దశలో ఉన్నదనే విషయాన్ని పోలీసు అధికారులు ఫిర్యాదుదారులకు టెలిఫోన్‌ల ద్వారా తెలియజేయడం జరిగింది. కేసుల పురోగతిని ఫిర్యాదుదారులకు వివరించడం ద్వారా అపోహలు తొలగిపోయే అవకాశం ఉంది. కేసుల పురోగతిని వివరించడం ద్వారా ఫిర్యాదుదారులకు కేసు ఏదశలో ఉంది, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలపై అవగాహన ఏర్పడుతున్నది. కేసుల దర్యాప్తుల్లో పారదర్శకత పాటించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. కమిషనరేట్ వ్యాప్తంగా బుధవారం నాడు రాత్రివరకు నిర్వహించిన ఫిర్యాదుదారుల ఫీడ్‌బ్యాక్ డే సందర్భంగా 430 మందికి కేసుల పురోగతిని తెలియజేయడం జరిగింది.

గతంలో ఫిర్యాదుదారులకు తమ కేసు ఏదశలో ఉందో తెలుసుకునే అవకాశం ఉండేదికాదు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసుల పనితీరు, కేసుల దశలను పోలీసు అధికారులే టెలిఫోన్‌లు చేసి తెలియజేస్తుండటం వల్ల ఫిర్యాదుదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ప్రతినెల 10న ఈ ఫీడ్‌బ్యాక్ డేను నిర్వహించడం జరుగుతున్నది.

సిద్దిపేటలో తొమ్మిదో తరగతి విద్యార్థికి కరోనా

సిద్దిపేట, జూన్ 11 : జిల్లాలో మరోసారి కరోనా కేసులు కలకలం సృష్టించాయి. మిరుదొడ్డి మండల పరిధిలోని జంగంపల్లి గ్రామానికి చెందిన జెడ్పీ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి అఖిల్ గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్నాడు. ఇరవై రోజుల నుంచి హైదరాబాద్ లోని ఎంఎన్ జే క్యాన్సర్ దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు. అఖిల్ కు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించగా కరోనా వైరస్ సోకిందని మిరుదొడ్డి, భూంపల్లి దవాఖాన వైద్యాధికారి మల్లికార్జున్ వెల్లడించారు.

జగిత్యాలలో కారెక్కిన కాంగ్రెస్ నేతలు

జగిత్యాల,జూన్ 11 : టీఆర్ఎస్ లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా జిల్లాలోని వెల్గటూర్ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ టీపీపీసీ సభ్యుడు, చుక్క శంకర్ రావు, మండలంలోని జగదేవ్ పేట, రాంనూర్ గ్రామాల నుంచి వారి అనుచర వర్గం.. 300 మంది కాంగ్రెస్ ను వీడి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో టీఆర్ఎస్ లో చేరారు. వీరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసే పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరికలు

జగిత్యాల,జూన్11(ఆర్ఎన్ఎ): తెలంగాణలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి ఒక్కరూ టీఆర్ఎస్‌లో చేరాలని చూస్తున్నారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. అందుకే ప్రజలంతా టిఆర్ఎస్ వెన్నంటి నడుస్తున్నారని అన్నారు. టీఆర్ఎన్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా జిల్లాలోని వెల్గటూర్ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ టీపీపీసీ సభ్యుడు, చుక్క శంకర్ రావు, మండలంలోని జగదేవ్ పేట, రాంనూర్ గ్రామాల నుంచి వారి అనుచర వర్గం.. 300 మంది కాంగ్రెస్ ను వీడి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో టీఆర్ఎస్ లో చేరారు. వీరికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసే పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

సిమెంట్ కంపెనీల ప్రతినిధులతో మంత్రులు భేటీ

హైదరాబాద్,జూన్ 11: సిమెంట్ కంపెనీల ప్రతినిధులతో మంత్రులు కేటీఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సిమెంట్ ధరను తగ్గించాలని మంత్రులు కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డి కంపెనీల ప్రతినిధులను కోరారు. ప్రభుత్వ సూచనలకు సిమెంట్ కంపెనీలు సానుకూలంగా స్పందించాయి. వచ్చే వారంలో ఏ మేరకు ధర తగ్గించే విషయాన్ని తెలియజేస్తామని కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వానికి తెలియజేశారు. మరో మూడేళ్లపాటు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంతోపాటు ప్రభుత్వపథకాలకు రూ.230కి ఒక సిమెంట్ బస్తా ఇచ్చేందుకు సిమెంట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు సమాచారం.

హుజూర్ నగర్ ప్రాంతంలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాల్సి ఉందని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ తెలిపారు. యువతకు శిక్షణ ఇచ్చేందుకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణా సంస్థ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, మేయర్ బొంతు రామ్మోహన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సుడా చైర్మన్‌గా పువ్వాడ అనుచరుడు

ఖమ్మం,జూన్11(ఆర్ఎన్ఎ): స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ (సుడా) చైర్మన్‌గా సీనియర్ టీఆర్ఎస్ నాయకులు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అనుచరుడు బచ్చు విజయ్ కుమార్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ వ్యవహారాల శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా విజయ్‌కుమార్ నియామక ఉత్తర్వులు అందుకున్నారు. సుడా చైర్మన్‌తో పాటు అడ్వైజరీ కమిటీని కూడా గురువారం ప్రకటించారు.

సింగరేణి డిస్మిస్ కార్మికులను విధుల్లోకి తీసుకునేలా చొరవ తీసుకోండి

-ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీకి విజ్ఞప్తి
-సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను కలిసిన సంఘం అధ్యక్షుడు నారాయణ

వేములవాడ, జూన్ 11(నేటినిజంప్రతినిధి):గత పదహారు సంవత్సరాలుగా సింగరేణిలో బొగ్గ గనుల్లో వివిధ కారణాలతో సింగరేణి యాజమాన్యం విధుల్లోంచి తొలగించిన దాదాపు 5వేల మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ కి డిస్మిస్ కార్మికుల సంఘం అధ్యక్షుడు శనిగరపు నారాయణ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ లో బుధవారం దారుస్సలాం ఎంఐఎం కార్యాలయంలో నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. గత 16 ఏండ్లుగా డిస్మిస్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని తాము సింగరేణి కార్యాలయాల ఎదుట అలుపెరుగని ఉద్యమాలు, ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ మేరకు అసదుద్దీన్ ఒవైసీని కలిసేందుకు సమయం తీసుకోవాలని నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

అహ్మద్ హుస్సేన్ సింగరేణి కార్మికుల సమస్యలను అసదుద్దీన్ ఒవైసీ కి తెలియపర్చి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎంఐఎం కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, రామగుండం ఎంఐఎం శాఖ అధ్యక్షుడు షేక్ హాజీ అలీ, జాయింట్ సెక్రటరీ నాయబ్, కోశాధికారి మీర్ జాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం... మా కోసం....

-ఆపద లో ఉన్నవారికి టి.ఆర్.కె అభయం
- అధైర్యపడవద్దు.... అండగా ఉంటాం

వేములవాడ, జూన్ 11(నేటినిజంప్రతినిధి):చందుర్తి మండలంలోని రామరావుపల్లి గ్రామానికి చెందిన గంగారాం, శారదల కుమారుడు గంగస్వామి(15) గత 2 నెలల క్రితం ప్రమాదవశాత్తు కింద పడి వెన్నుపూస దెబ్బ తిని, నరాలు పని చేయక నడవలేక మంచానికే పరిమిత మయ్యాడు.

విషయం తెలుసుకున్న టి ఆర్ కె ట్రస్ట్ ట్రస్ట్ డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్, ట్రస్టు ప్రతినిధి గంగవరపు శ్రీధర్ లు బాధిత కుటుంబానికి 10,000 రూపాయల నగదు, 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు సహాయంగా అందజేశారు.

ఈసందర్భంగా ట్రస్ట్ డైరెక్టర్ మహేశ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రోజు కూలీ పనిచేసుకునే గంగారాం కుటుంబానికి దాతలు ఎవరైనా సరే ముందుకు వచ్చి సహాయం చేయాలని, మీడియా ద్వారా వచ్చిన కథనాలకు స్పందించిన టి ఆర్ కే ట్రస్ట్ వ్యవస్థాపకులు రామ్ కుమార్ గారు సూచనల మేరకు తరఫున సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఆర్.ఎస్ నాయకులు మ్యాకల ఎల్లయ్య, ట్రస్టు సభ్యులు కేవీ.మహేశ్ రెడ్డి, రాకేష్, దీపక్, సంతోష్, ప్రదీప్, ప్రేమ్, క్రాంతి, దీలిప్, రాజు, శేబ్బు మహమ్మద్ లు పాల్గొన్నారు

ప్రేక్షకులు లేకున్నా ఐపిఎల్ నిర్వహణ

బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ కీలక వ్యాఖ్యలు



కోల్‌కతా,జూన్11(ఆర్ఎన్ఎ): ఐపీఎల్ నిర్వహణపై బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది జరగాల్సిన ఐపీఎల్ టోర్నీని.. అవసరమైతే ఖాళీ స్టేడియాల్లోనూ నిర్వహించే అవకాశం ఉందన్నారు. ప్రేక్షకులు లేకున్నా పోలీలకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కోవిడ్19 వల్ల ఇండియన్ ప్రీమియర్ లీగ్ .. నిరవధికంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. కానీ ఆ మెగా టోర్నీని ఈ ఏడాది నిర్వహించేందుకు విశ్వాసంగా ఉన్నట్లు గంగూలీ తెలిపారు. టోర్నీ నిర్వహణకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఐసీసీ బోర్డు మీటింగ్ తర్వాత ఈ అంశంపై బుధవారం రాత్రి అన్ని సంఘాలకు గంగూలీ లేఖ రాశారు. ఈ ఏడాది ఎట్టి పరిస్థితుల్లోనైనా ఐపీఎల్‌ను నిర్వహించే ఆసక్తితో గంగూలీ ఉన్నట్లు ఆ లేఖ ద్వారా తెలుస్తోంది. అభిమానులు, ఫ్రాంచైజీలు, ప్లేయర్లు, బ్రాడ్‌కాస్టర్లు, స్పాన్సర్లు, స్టేక్ హోల్డర్లతో ఈ అంశంపై చర్చిస్తున్నట్లు గంగూలీ తెలిపారు. భారత్‌తో పాటు ఇతర దేశాలకు చెందిన క్రికెటర్లు.. ఈ ఏడాది జరగాల్సిన ఐపీఎల్‌లో పాల్గొనేందుకు ఆసక్తిని ప్రదర్శించారని, మేం కూడా ఈ టోర్నీపై ఆశగా ఉన్నామని, భవిష్యత్తు కార్యాచరణను త్వరలో వెల్లడించనున్నట్లు గంగూలీ తెలిపారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.